ఆంధ్రపత్రిక ఉగాది సంచిక
చక్కని చిత్రాలు, కథలు మొదలగు
అనేక అపూర్వ విషయాలతో వెలువడుతుంది
పంచాంగంలో సుమారు 22వ
పేజీలు వెలువడి పోస్టుద్వారా రుసి
వి. పి.లు పంపు చున్నారు కోరండి.
త్వరపడి మీ కాపీను రిజర్వుచేసుకోండి.

Regd. No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 337

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 1 [illegible] xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఈ బ్యాడ్జి కలవు
పెంటిజ్ మాల్
(శెల్లో నా లేకుండా)
1. వీపుతను త్వరగా తగ్గించును.
2. వాడినతర్వాత గుండెలో మంట. పోటుకుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (ఆంధ్ర)
పోస్టు బాక్సు నెం: 181
విజయవాడ - 1.

జాతివివక్షా విధానాలు మార్చుకు దక్షిణాఫ్రికా నిరాకరణ

తమ దేశంలో అందరికీ కావలసిన విధానమనువెర్వోర్డ్ మొండివాదం

కామన్వెల్తు వ్యవస్థ ఛిన్నాభిన్నమయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని ప్రధాని నెహ్రూ హెచ్చరిక

లండన్, మార్చి 14: జాతివివక్షణవిధానం దక్షిణాఫ్రికాలో అన్నివర్గాల ప్రజలకు కావలసినట్టిదని, ఈ విధానాన్ని ఇతరులు తెగనాడటం దక్షిణాఫ్రికా అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కల్పించుకొనడమే అవుతుందని, దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డ్ నిన్న సాయంత్రం కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో విమర్శలకు సమాధానం చెప్పారు. కామన్వెల్తు ప్రధానుల హితబోధలను ఏమాత్రం చెవి కెక్కించుకోక, డా. వెర్వోర్డ్ జాతివివక్షణను మొండిగా సమర్థించుకుంటూ, రెండుగంటల సేపు ప్రసంగించారు.

అంతకుపూర్వం భారత ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికాను కామన్వెల్తులో ఉంచనిచ్చినట్లయితే, జాతి వివక్షణ విధానాన్ని తమించి ఉపేక్షించినట్లే అవుతుందని, తత్ఫలితంగా కామన్వెల్తుపట్ల ఇంతకాలం విధేయులుగా ఉన్న కొన్ని రాజ్యాలు కామన్వెల్తునుంచి తప్పుకోవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని అన్నారు. అయితే, కేవలం దక్షిణాఫ్రికా జాతి వివక్షణ కారణంగా కామన్వెల్తునుంచి వైదొలగితే, కామన్వెల్తు విచ్ఛిన్నమై పోతుందని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

నెహ్రూయేగాక, ఇతర కామన్వెల్తు దేశాల ప్రధానులుకూడా దక్షిణాఫ్రికా విధానాన్ని తీవ్రంగా విమర్శించారు. కొందరు దక్షిణాఫ్రికా రిపబ్లిక్ అయిన తరువాత కామన్వెల్తులో చేర్చుకోకూడదన్నారు. మొత్తం మీద ప్రధాన మంత్రుల చర్చ స్థూలంగా జరిగిందేగాని, ఇతమిత్థమైన సూచనలేవీ చర్చకురాలేదు. ఏకొన్ని రాజీ ప్రతిపాదనలు కొందరు ఆలోచిస్తున్నట్లు తెలిసింది కాని అవేవో బయటకు పొక్కలేదు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో, కామన్వెల్తు విస్తృతి పెంచి వృద్ధినొందటంలో భారత్, ఆఫ్రికా, ఇతర ఆసియాదేశాల ప్రజల భావాలను మన్నించాలని అన్నారు.

కామన్వెల్తు అంటే స్వతంత్ర ప్రజలు స్వేచ్ఛగా నిర్మించుకొన్న సంస్థ అనీ దక్షిణాఫ్రికా ఎడల ఈ అన్యాయం నిజంకాదనీ శ్రీ నెహ్రూ అన్నారు. దక్షిణాఫ్రికాను కామన్వెల్తు రాజ్యంగా ఉండనిస్తే ఆఫ్రికేషియా ప్రజలు జాతి వివక్షణ విధానం కొనసాగుతున్నట్లే భావించగలరనీ అందువల్ల నిజానికి కామన్వెల్తులో ఉండాలని అనుకుంటున్న సభ్యదేశాలుకూడా కామన్వెల్తు నుండి నిష్క్రమించే పరిస్థితి ఏర్పడవచ్చునని శ్రీ నెహ్రూ అభిప్రాయపడ్డారు. ఏ ఇతర కారణాలవల్లనో కాక కేవలం దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానంవల్లనే నైజీరియా తీసుకొన్న సభ్యదేశాలు నిష్క్రమించవలసి వస్తే కామన్వెల్తు క్షీణించి విచ్ఛిత్తి కాగలదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

అనేక ప్రధానులు దక్షిణాఫ్రికా జాతి వివక్షణ విధానాన్ని ఖండించటమేకాక కొందరు దక్షిణాఫ్రికాను కామన్వెల్తులో తిరిగి చేర్చుకోవటానికికూడా వ్యతిరేకించారు.

ప్రధానుల మనస్సులలో అనేక రాజీ ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తున్నది. అయినా పునః సభ్యత్వం కొరకు డా॥ వెర్వోర్డ్ పెట్టుకున్న దరఖాస్తును ఆయన ఉపసంహరించుకుంటే ప్రధానులందరూ సంతృప్తిగా నిట్టూరుస్తారనేది నా నమ్మకం.

జాతివివక్షణ విధానంపై బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేటి ఉదయం చర్చ ప్రారంభించారు. కొన్ని పంచ రాష్ట్రాలలో ఆయన వ్యతిరేక అభిప్రాయాలను చాలా గట్టిగా వెల్లడించారు. శ్రీ మాక్మిలన్ అభిప్రాయాలను డా॥ వెర్వోర్డ్ వాటి లుకిగా వున్నారు. కామన్వెల్తు ఈ నెల 22వ తేదీన ప్రారంభమై ఆఫ్రికా విదేశాంగమంత్రి శ్రీ వెరికి చాల ఆవేశాన్ని ప్రదర్శించవలసి వస్తుంది.

సమావేశ వాతావరణం ఉద్రేకపూరితంగా ఉంచటానికి గాను ప్రధానులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొన్నారు. కొన్ని సందర్భాలలో ఆరోపణలు ఎదురుదాడులుగా మారినవి. ఆఫ్రికా ప్రధానులు ఆఫ్రికా ఖండంలో జాతి వివక్షణ విధానాలు అమలుపరచటం గురించి ఆరోపణలు చేసారు. ఆఫ్రికా ప్రధానులు ఆఫ్రికా ఖండంలో జాతి వివక్షణ విధానాలు అమలుపరచటం గురించి ఆరోపణలు చేసారు. ఆఫ్రికా ప్రధానులు ఆఫ్రికా ఖండంలో జాతి వివక్షణ విధానాలు అమలుపరచటం గురించి ఆరోపణలు చేసారు.

ప్రధాని ఒక్క సలహాదారునితో మాత్రమే సమావేశాలలో పాల్గొన్నారు. మామూలుగా ముగ్గురు సలహాదారులు పాల్గొనటం ఆచారము. భారతదేశం తరపున శ్రీమతి విజయలక్ష్మీపండిట్ సభలలో పాల్గొన్నారు.

నిరాయుధీకరణ, అణు పరిశోధనలు మున్నగు ప్రధాన అంతర్జాతీయ సమస్యల మూలంగా గతివారపు చర్చలలో దక్షిణాఫ్రికా జాతివివక్షణా విధానంలా లేదు. అయితే దక్షిణాఫ్రికా ఎడల నిశ్చిత చర్యలు తీసుకోవాలని కామన్వెల్తులోని అనేక ఆఫ్రేషియా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. కామన్వెల్తు బలహీనం కాకుండా ఉండటానికి ఇది ఎంతో అవసరం అని వారి భావం. కొన్ని దేశాల విధానాలకు దక్షిణాఫ్రికా విధానం విభిన్నమైనందున ఆ దేశాల వారు కామన్వెల్తునుండి నిష్క్రమించవలసి రావచ్చునే అభిప్రాయం కూడా ఉన్నది.

టాంగనీకా ముఖ్యమంత్రి శ్రీ జూలియస్ నైరెరె కామన్వెల్తు ప్రధానులకు పంపిన సందేశ ప్రభావం బాగా గోచరిస్తున్నదని అనుకుంటున్నారు. మరో రెండు సంవత్సరాలలో టాంగనీకా స్వతంత్రం పొందనున్నది. 1963 నాటికి కూడా వర్ణవివక్షణతో కూడిన దక్షిణాఫ్రికా కామన్వెల్తులో ఉంటే కామన్వెల్తు సభ్యత్వానికి తమ దేశం దరఖాస్తు చేయజాలదని ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ ఇక్కడికి వచ్చినప్పుడు దక్షిణాఫ్రికాను మళ్లా కామన్వెల్తులో చేర్చుకు నేవిషయంలో వేసిన ప్రశ్నలను దాటవేశారు. ఆయన గత వారం అంతలో ఈ సమస్యకు సంబంధించిన అన్ని విషయాలనూ జాగ్రత్తగా ఆలోచించారని తెలుస్తున్నది. నేటి సమావేశంలో శ్రీ నెహ్రూ 1946 నుండి భారతదేశం అనుసరిస్తున్న జాతివివక్షణ వ్యతిరేక విధానాన్ని సిద్ధాంతాలను వివరించారని తెలుస్తున్నది. ఈ సిద్ధాంతాలనే శ్రీ నెహ్రూ శ్రీ మాక్మిలన్ గ్రామీణ నివాసంలో బసచేసినప్పుడు కూడా వివరించారు.

గత అనేక సంవత్సరాలుగా భారత దేశానికి దక్షిణాఫ్రికాతో ఏ విధమైన సంబంధాలూ లేవు. అంతే కాకుండా ఐక్యరాజ్య సమితిలో భారత్ సర్వదా జాతివివక్షణను వ్యతిరేకిస్తూనే వచ్చింది.

మే 31 వ తేదీ తరువాత దక్షిణాఫ్రికా రిపబ్లిక్ ఔతుంది. అప్పుడు జాతివివక్షణ విధానాన్ననుసరించే ఆదేశం కామన్వెల్తులో ఉండవచ్చా అనే ప్రశ్నపై నేడు 5 గంటలకు పైగా చర్చ జరిగింది.

ఉదయం 10.30 కoll కు (గ్రీన్విచ్ కాలమానం) కామన్వెల్తు ప్రధానుల ప్రత్యేక సమావేశం జరుగుతుంది. అభిప్రాయాలు స్వేచ్ఛగా వెల్లడించుకు నేందుకు రేపటి సమావేశంకూడ రహస్య వాతావరణంలో జరుగుతుంది.

నేటి ఉదయపు సమావేశంలో కెనడా, భారత్, పాకిస్థాన్, సీలోన్, ఘనా, మలయా, నైజీరియా ప్రధానులు జాతి వివక్షణను నిశితంగా ఖండించారు. శ్రీ టుంకు అబ్దుల్ రహమాన్ (మలయా) ప్రసంగిస్తూ కామన్వెల్తు దేశాలకు సమానాదర్శాలు, సిద్ధాంతాలు, లక్ష్యాలు ఉండాలని అన్నారు. ఈ లక్ష్యాలు మానవహక్కులను మన్నించేవిగాను జాతివివక్షణకు అతీతమైనవిగానూ ఉండాలని ఆయన అన్నారు.

నేటి ఉదయం సభ్యులు చేసిన విమర్శలకు శ్రీ వెర్వోర్డ్ ఏ అంశానికీ అంశంగా తాపీగా సమాధానం ఇచ్చారు. ఆ తరువాత సభ్యులు వరుసక్రమంలో దక్షిణాఫ్రికా ప్రధానివాదనలను ఖండించారు.



ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మొన్న 9-వ తేదీన సచివాలయంలో 'మైనింగ్ కార్పొరేషన్'కు ప్రారంభోత్సవం జరిపిన ప్పటి చిత్రం.

హైదరాబాదులో అంతరిక్షపరిశోధన

బేగంపేటనుంచి బెలూన్ ప్రయోగం

హైదరాబాద్, మార్చి 13: అమెరికా, భారతదేశము కలిసి గత మాసము ఇక్కడ ప్రారంభించిన అంతరిక్షపరిశోధనా కార్యక్రమము కొనసాగుతోంది.

ఇవాళ ఉదయం బేగంపేట విమానాశ్రయంనుండి మొదటి బెలూన్‌ను వదిలారు. 'హీలియం'తో నిండిన ఈ బెలూన్ వ్యాసము 75 అడుగులు వున్నది. ఉదయం 7 గంటలకు అంతరిక్షములోకి వదిలిన ఈ బెలూన్ 75 వేల అడుగుల ఎత్తుకుపోయి 300 పౌనుల బరువుగల ప్రత్యేక సాధనములతో భోగట్టాను సమాదు చేస్తుంది.

'చంద్రమౌళి రాజీనామా ఇవ్వాలి లేదా క్షమాపణ చెప్పుకోవాలి'

శాసనసభను మభ్యపరచ యత్నించారని ప్రతిపక్షనాయకుని విమర్శ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: సహకారశాఖమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి రాజీనామా అయినా చేయాలి లేదా సభవారికి కనీసము క్షమార్పణ అయినా చెప్పుకోవాలి అని ప్రతిపక్ష నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నేడు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కోరారు.

పశ్చిమగోదావరి జిల్లా మార్కెటింగ్ సొసైటీకి నామినేషనుల విషయమై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అడ్వకేటు జనరలు ఇచ్చిన అభిప్రాయంలోని భాగాలను మంత్రి శ్రీ చంద్రమౌళి సభవారికి చదివి వినిపించినప్పుడు ఆయన తనకు అనుకూలమైనవాటినే చదివి సభవారిని తప్పుదారి పట్టించడానికే ప్రయత్నించారని శ్రీ సుందరయ్య ఆరోపించారు.

అంతకుముందు సభాపతి శ్రీ కాళేశ్వరరావుగారు గతంలో శాసనసభలో ఈ విషయమై వచ్చిన ప్రశ్నకి సభవారి సరుకు తెచ్చి మంత్రిగారు హైకోర్టు తీర్పుపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్నుంచే సభలో చదివినట్లు రికార్డుద్వారా తెలుస్తోందని, వాగ్దానము చేసిన విధముగా మంత్రి అడ్వకేట్ జనరల్ పంపిన అభిప్రాయము యొక్క ప్రతిని సభవారికి అందజేసివున్నారని అన్నారు. అందువల్ల హైకోర్టుతీర్పు ప్రతిని సభముందు వుంచాలని మంత్రిని ఆదేశించే అధికారము నిబంధనల ననుసరించి తమకు లేదన్నారు.

ఆసమయంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య లేచి లోగా సభలో మంత్రి ఉల్లేఖించిన వాక్యాలు అసెంబ్లీ రికార్డులనుంచి చదివి వినిపించారు. ప్రభుత్వానికి అడ్వకేటు జనరలు పంపిన అభిప్రాయప్రకటన ఇలా వున్నది: "అనుమానానికి కొంత తావు వున్నప్పటికి ప్రభుత్వము రిజిస్ట్రారును ఆదేశించిన దనటానికిగాని, రిజిస్ట్రారు ప్రభుత్వమువారు పేర్కొన్నవారిని నియమించవట్లుగాని ఆధారం లేదు."

శ్రీ సుందరయ్య ఇల్లా అన్నారు: "మంత్రి అడ్వకేటు జనరలు అభిప్రాయాన్ని సభలో చదివినప్పుడు "అనుమానానికి తావు వున్నప్పటికీ" అన్న వాక్య భాగాన్ని చదవకుండా, మిగిలినభాగాన్ని తమకు అనుకూలమైన భాగాన్ని మాత్రమే" చదివారు. దీనినిబట్టి మంత్రిసభ వారిని మభ్యపరచటానికి పూనుకున్నారనేది స్పష్టమవుతున్నది.

సభాపతి: మేము లాయర్లం, అల్లాగే చేస్తాము. ఎవరికి అనుకూలమైనవాటిని వారు కోర్టులో చెపుతారు.

శ్రీ సుందరయ్య: ఇది కోర్టు కాదు కదా. వాస్తవానికి అసలు తీర్పు ఇంకా 'పెండింగ్'గావున్నది. అదీగాక తీర్పుపై హైకోర్టుతీర్పు ప్రతి లేకుండానే అడ్వకేట్ జనరలు అభిప్రాయాన్ని వెల్లడించలేరు గదా. ఆయన వద్దవున్నది అఫర్డేజ్ కాపీయా లేక కార్బన్ కాపీయా, లేక సెనోగ్రాఫరీ కాపీయా అన్నది సమస్య కాదిక్కడ. సమస్య మొదలు పెట్టాగో అప్పుడే ఆయన ఆ పత్రము ప్రజాక్షేమముదృష్ట్యా విడుదుల చేయకూడదనే వాదమును వదులుకున్నారన్నమాట.

సభాపతి: తీర్పుప్రతి ప్రజాక్షేమానికి వ్యతిరేకముకాదు. అది పబ్లిక్ డాక్యుమెంటు. అందులో సందేహము లేదు. అయితే మంత్రి చదివింది అడ్వకేట్ జనరల్ వెల్లడించిన అభిప్రాయంనుంచే కాని తీర్పుభాగాలు కావు. 'ఇది యదార్థ విషయం.' మంత్రి అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని సభవారి ముందు వుంచారు. అంతటితో అది సరి. ఇక గందరగోళం అనవసరం. అడ్వకేట్ జనరల్ అభిప్రాయాన్ని అందజేసి మంత్రి తన విధిని నెరవేర్చుకున్నారు."

శ్రీ సుందరయ్య ఇంకా ఇల్లా అన్నారు: "పీటన్నింటినిబట్టి మంత్రి శాసనసభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించారన్నది తేలిపోయింది. పైగా రిజిస్ట్రారు పైన హైకోర్టుచేసిన విమర్శ చాల ఘాటుగా వున్నాయి. ఈ పరిస్థితులలో మంత్రి రాజీనామా చేయాలి. లేదా కనీసము సభవారికిక్షమార్పణ అయినా చెప్పుకోవాలి. ఏదో కాంగ్రెసుహారీకి మెజారీ వున్నదిగదా అంటే అదివేరే సంగతి.

సభాపతి: ఇప్పుడు వారంతా ఏకమయ్యారు కూడా (నవ్వు).

శ్రీ సుందరయ్య: వారంతా ఏకమైనందుకు నాకేమీ అభ్యంతరము లేదు. కాని ఏకమైనామా దా అని అంతకంటే ఎక్కువ తప్పులు చేయకూడదనే నా కోరిక.

చంద్రమౌళి జవాబు

ఈ సమయంలో మంత్రి శ్రీ చంద్రమౌళి లేచి తాము సభవారిని తప్పుపట్టించ యత్నించలేదనీ, పైగా అధ్యక్షుని ఆదేశానుసారము అడ్వకేట్ జనరల్ ఇచ్చిన అభిప్రాయము యొక్క ప్రతిని సభవారికి అందజేశామనీ అన్నారు.

సభాపతి: నిజమే. పోతే రిజిస్ట్రారు పైన హైకోర్టు ప్యాసుచేసిన విమర్శల విషయం మీరు తిరువాతి ఆలోచించుకుందురుగాని. దానిపై ఏమిచర్యతీసుకోవాలో కూడా మీరు ఆలోచిస్తారుగదా.

ఆ సమయంలో కాంగ్రెసుసభ్యుడు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర లేచి ఈ సమస్యకు సంబంధించిన అసెంబ్లీ నిబంధనలలోని 244 నిబంధనను సభాపతి దృష్టికి తెచ్చారు. ఈ నిబంధనలో 'డిస్పాచ్ ఆర్ అదర్ స్టేట్ పేపర్' అని వున్నదని అంగువల్ల హైకోర్టుతీర్పు ఈ రెంటి క్రిందకు రాదని అన్నారు. పైగా ఈ నిబంధనకు జోడించిన ఉపనిబంధనలలో ఒక సభ్యుడు ఒక పత్రము యొక్క 'సమ్మరీ' ఇవ్వవచ్చని ప్రజాక్షేమం దృష్ట్యా ఆ పత్రము సభముందు పెట్టక పోవడానికి ఆయనకు హక్కు వున్నదనీ వాదించారు.

శ్రీ సుందరయ్య: దొరగారు లాయరుగా తమ అభిప్రాయం వెల్లడించారు. కాని ఒక్కలాయరు అభిప్రాయాన్ని మాత్రమే మనం తీసుకోరాదు. ఆయన ఒక విధముగా భావిస్తే మనం ఒక విధముగా భావించవచ్చు. ఎప్పుడైతే మంత్రి ఒకపత్రాన్నుండి సభలో చదవడం అల్లా అడ్వకేటు జనరల్ వద్ద తీర్పు ప్రతి ఉండివుంటుందనేదే. అందువల్ల మంత్రికి ఈనాటివరకు తీర్పు కాపీ లభించి లేదంటే అర్థముగాకుండావున్నది" అని శ్రీ సుందరయ్య అన్నారు.

సభాపతి: నిజమే. పోతే రిజిస్ట్రారు పైన హైకోర్టు వ్యక్తంచేసిన విమర్శల విషయం మీరు తిరువాతి ఆలోచించుకుందురుగాని. దానిపై ఏమిచర్యతీసుకోవాలో కూడా మీరు ఆలోచిస్తారుగదా.

ఆ సమయంలో కాంగ్రెసుసభ్యుడు శ్రీ రొక్కం లక్ష్మీనరసింహందొర లేచి ఈ సమస్యకు సంబంధించిన అసెంబ్లీ నిబంధనలలోని 244 నిబంధనను సభాపతి దృష్టికి తెచ్చారు. ఈ నిబంధనలో 'డిస్పాచ్ ఆర్ అదర్ స్టేట్ పేపర్' అని వున్నదని అంగువల్ల హైకోర్టుతీర్పు ఈ రెంటి క్రిందకు రాదని అన్నారు. పైగా ఈ నిబంధనకు జోడించిన ఉపనిబంధనలలో ఒక సభ్యుడు ఒక పత్రము యొక్క 'సమ్మరీ' ఇవ్వవచ్చని ప్రజాక్షేమం దృష్ట్యా ఆ పత్రము సభముందు పెట్టక పోవడానికి ఆయనకు హక్కు వున్నదనీ వాదించారు.

శ్రీ సుందరయ్య: దొరగారు లాయరుగా తమ అభిప్రాయం వెల్లడించారు. కాని ఒక్కలాయరు అభిప్రాయాన్ని మాత్రమే మనం తీసుకోరాదు. ఆయన ఒక విధముగా భావిస్తే మనం ఒక విధముగా భావించవచ్చు. ఎప్పుడైతే మంత్రి ఒకపత్రాన్నుండి సభలో చదవడం

బీహార్ జనాభా 4 కోట్ల 64 లక్షలు

పాట్నా, మార్చి 13: బీహార్ రాష్ట్రజనాభా 4 కోట్ల 64 లక్షల 57 వేల 42 అని తేలింది. 1951 జనాభా లెక్కల ప్రకారం 3 కోట్ల 87 లక్షల 83 వేల 778 వుంది. అనగా గత పదేళ్ళలో జనాభా 76 లక్షల 73 వేల 264 పెరిగింది. సుమారు 19.78 శాతం పెరుగుదల కనిపిస్తోంది. ఈ విషయాలను బీహార్ ముఖ్యమంత్రి పండిట్ వినోదానంద్ ఝా నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

భారతదేశంలో అత్యధిక జనాభాగల రాష్ట్రాలలో బీహార్ రెండవది. విస్తీర్ణంలో తొమ్మిదవది.

కాంగోకు భారత సేనల ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 14: అవసరమయితే పోరాటానికి సిద్ధపడగల భారతసేన మొదటిజట్టు నేడు కాంగోకు బయలుదేరివెళ్లింది. పాలం విమానాశ్రయంవద్ద రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్, సైనిక దళాల ప్రధానాధికారి శ్రీ పి. యన్. థాపర్, పార్లమెంటు సభ్యులు నీడ్కోలిచ్చారు.

ఏడాదికి ఒక్కసారి మాత్రమే ఉపాధ్యాయుల బదిలీ

ప్రభుత్వ నిర్ణయం: పంచాయతీ పాలన సమర్థిస్తూ ప్రణాళికమంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13: ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి స్థానిక పరిపాలన, సమాజాభివృద్ధి పద్దుక్రింద జరిగిన చర్చకు సమాధానమిస్తూ ప్రజలదృక్పథము బాగా, దేశాభ్యుదయానికి అనుకూలముగా మార్చువచ్చినప్పుడే అధికార వికేంద్రీకరణ జయప్రదము కాగలదన్నారు.

శ్రీ పి. నరసింగరావు (కాంగ్రెసు) అధ్యక్ష స్థానములో ఉన్నారు.

మంత్రి సమాధానము యిచ్చిన తరువాత సభవారు పై పద్దు క్రింద రు. 5,34,19,300 లు మంజూరు చేశారు.

ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలన్నీ వీగిపోయాయి.

శ్రీ రంగారెడ్డి దాదాపు ఒక గంటసేపు చర్చకు సమాధానము చెబుతూ ఇలా అన్నారు: "పంచాయితీ సమితులు, పంచాయితీలు మన రాష్ట్రములో మొత్తముమీద బాగానే పనిచేస్తున్నాయి. 14500 పంచాయతీలలో 10 వేల కొత్త ఎన్నికలు జరుపుకొన్నాము. నూటికి ఒకటి తప్ప మొత్తము మీద అన్ని బాగానే ఉన్నాయి. 271 పంచాయితీ సమితులలో ఆరేడు పెద్ద తగాదాలు మాత్రమే ఉన్నాయి. అన్నీ పక్షపాతముగా వ్యవహరిస్తున్నవని చెప్పడం సమంజసము కాదు. ఉన్న లోటును తొలగించుకోవాలి గాని, అసలు పద్ధతి ఎత్తివేయమనడం మంచిదికాదు. ఈ విధానము ఎల్లాపనిచేస్తోందీ శ్రీ బల్వంరాయ్ మెహతా సంఘంవారు పర్యవేక్షణ చేసి నివేదిక యిచ్చాక మనము తగు సర్దుబాట్లు చేసుకోవచ్చు."

"పంచాయతీలు తమ ఆదాయాన్ని వృద్ధి చేసుకోవాలి. గ్రామాలు ఆరోగ్యవంతముగా, సౌభాగ్యవంతముగా ఉండేట్టు చూసుకోవాలి. ఎప్పటికీ ఎక్కడనుంచో డబ్బు వస్తుందేమోనని ఎదురుచూసే స్వభావము పోవాలి. విద్యార్థులు చేసవి సెలవులో గ్రామాభ్యుదయానికి పడుంకట్టి పనిచేయాలి. గ్రామ పంచాయితీలు దళబంధం వద్దతి, భూమి చవుడు కాకుండా ఉండే మార్గాలు అవలంభించాలి."

"పంచాయితీసమితులలో ఆయా పక్షాల బలాలకు తగినట్లు అర్థికస్థాయి సంఘాలలో ప్రాతినిధ్యము కావాలి. హరిజనవాడలలో మొత్తము ఖర్చులో 15% వెచ్చించాలని నిర్ణయించాము."

"ఉపాధ్యాయుల బదిలీల గూర్చి చాలా ఆక్షేపణలు వచ్చినవి. అందులో నెల్లూరు జిల్లాలో ఒకటి, రెండు సక్రమముగా జరుగకపోతే అవుచేయించాలి. ఏటా ఒకసారి తప్ప వీరిని బదిలీ చేయకుండా ఉండేందుకు చర్య తీసుకొంటున్నాము."

"జీవులు సక్రమమైన ప్రజాహిత కార్యాలకే త్రిప్పాలని పంచాయితీ అధ్యక్షులకు చెప్పాము. రైతులకు యిచ్చే బుణాలు భాగ్యవంతులకే ఉపయోగపడుతున్న వంటున్నారు. మూడువేల రూపాయలు అప్పుల పుచ్చుకొనే రైతు మరో రెండు వేలు ఖర్చుపెట్టవలసి ఉంటుంది. 750 పుచ్చుకొనే రైతు భూమి తనభాగ్యాంకుల నుంచి బుణము లభించేటట్టు చేయదలచాము. వెయ్యి రూపాయలు బుణం ఇవ్వాలంటే అయిదు వందలు కూడా ఇవ్వవచ్చు. చిన్న రైతులకు కూడా ఈ బుణాలు లభింపజేయాలనే మా అభిమతము."

"పంచాయితీల గూర్చి సమగ్ర శాసనము త్వరలో వచ్చినప్పుడు తగిన సంస్కరణలు కాగలవు. ప్రభుత్వము జిల్లా పరిషత్తులకు ఇచ్చే ధనము వెనుకబడిన ప్రాంతాల్లో ఎక్కువ వినియోగాము కావాలనే అభిప్రాయంతో యిస్తున్నాము. ఎరువులు ప్రజాహిత సంస్థల ద్వారానే పంచకము కావాలి. పంచాయితీ సమితులలో సెలెక్షన్ కమిటీలు ఉన్నచోట 700 మందికి తాత్కాలికముగా ఉద్యోగాలు యిచ్చారు. మూడు నెలలకు మించి ఎవరినీ తాత్కాలికముగా ఉంచరాదనీ వారిని క్రమ పద్ధతిన తీసుకోవాలనీ ఉత్తర్వు లిచ్చాము. ప్రజలయొక్క తోడ్పాటుతో ద్వితీయ ప్రణాళిక వలెనే తృతీయ ప్రణాళిక గూడా జయప్రదము కాగలదని అనిస్తున్నాము."

కోత తీర్మానాలన్నీ వీడిపోయాక పద్దుపై ఖర్చుకు సభవారు అంగీకరించారు.

భాయీ సాబ్

"బాబుగారూ! దానిదగ్గర కెళ్ళకండి! పట్టణాల్లో మాదిరికాదు! పల్లెపడుచులు, పల్లెటూరి అవుల ప్రవర్తన బహు అసాధ్యంగా వుంటుంది!"

ఆంధ్రలో కాఫీగింజల పంట

కేంద్రం పరిశీలనలో ఉన్నట్లు మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13: ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతాలలో కాఫీ గింజలు పండించటానికి ప్రభుత్వం ఒక ప్రతిపాదనను పరిశీలిస్తున్నదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల ఉపమంత్రి శ్రీ సతీష్‌చంద్ర నేడు లోక్‌సభలో శ్రీ మస్మాన్ ఆలీఖాన్ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కామన్‌వెల్త్‌లో సైప్రస్‌కు సభ్యత్వం

లండన్, మార్చి 13: సైప్రస్ నేడు కామన్‌వెల్తులో 13 వ సభ్యరాలు అయినది.

ఇక్కడ జరుగుతున్న కామన్‌వెల్త్ ప్రధానమంత్రుల సమావేశంలో పాల్గొనడానికై తరలిరావలసిందని సైప్రస్ రాజ్యాధినేత అర్చిబిషప్ మకారియోస్‌కు వెంటనే టెలిగ్రామ్ పంపబడింది.

ఆయన నికోసియానుంచి విమానంలో బయలుదేరి రేపు మధ్యాహ్నం లండన్ చేరవచ్చునని అనుకొంటున్నారు.

కామన్ వెల్త్‌లో సభ్యత్వంకోరుతూ సైప్రస్ పెట్టుకొన్న దరఖాస్తు ప్రధాన మంత్రుల సభలో ఆమోదించబడగానే అర్చిబిషప్ మకారియోస్‌కు తంతివార్త పంపారు.

నేటి ఉదయం సమావేశం ముగియగానే సైప్రస్ సభ్యత్వం ఆమోదించబడిన సంగతి కామన్‌వెల్తు సంబంధాల కార్యాలయం ప్రతినిధి ప్రకటించారు.

ఐదేళ్ళ కామన్‌వెల్త్ సభ్యత్వం కోరవలసివస్తే, ఆ విమ్మట అందునుంచి అవసరమైతే విడిపోవడానికి హక్కు వుండవలసినదని సైప్రస్ ప్రతినిధుల సభ క్రితం నెల 41-9 ఓట్లతో తీర్మానించింది.

82 సంవత్సరాల బ్రిటిష్‌పాలన చలిచూచిన సైప్రస్ గత ఆగస్టు 15 వ తేదీనే దాస్య శృంఖలాలను పటాపంచలు చేసి వేసిన విషయం పాఠకులకు విదితమే.

జిబుటీలో భూకంపం

అనేక భవనాల నష్టం

జిబుటీ (ఫ్రెంచి సోమాలీలాండ్), మార్చి, 13: గతరాత్రి ఇక్కడ సంభవించిన భూకంపంలో 17 వేలమంది జనాభా కలిగిన ఈ నగరం గడగడలాడిపోయింది. గత శనివారంనాటి రాత్రి ఇక్కడ నాలుగుసార్యాయాలు భూమి కంపించింది. మరణాల విషయం వార్త లందకపోయినా భవనాలు బాగా దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

మూర్తీస్
నారాయణ మోటారాయిల్స్
ఆయిల్ కింగ్ ఆఫ్ ఇండియా

యాలక్కాయ, లవంగము
తాంబూలములకు
యిప్పుడు అక్కరలేదు.
రూచి
సుగంధ ద్రవ్య సముదాయము
అన్ని కిరాణాకొట్లలో దొరకును.
బిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.
నానాకాస్మటిక్సు, విజయవాడ-2.
VARIETY'S

మీరు చదవాలి
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:-..... రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు.....రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు.....రూ. 3-50.
పోస్టు బుర్రులు చిరం క్రింద వ్రాసుకుంటాన్నే వి. పి. వెష్టు ద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణాలు, ఏలూరు, (ఆంధ్ర)
ఉచిత ప్రచురణ

నూనె మిల్లుల యజమానులారా!
మీరు యీ క్రింది యంత్రములను సెలకొల్పినయెడల కాంపౌండు లేపే స్క్రీముయొక్క గరిష్ట లాభమును పొందగలరు.
శక్తి ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు మాత్రమే
1. శక్తి జేవీ ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు — ప్రతి 24 గంటలకు 110టిన్నులు నూనెనిచ్చును. బారెల్ పరిమాణం 27'' × 5''
2. శక్తి 'ఎ' టైపు ఆయిల్ ఎక్స్‌పెల్లర్లు — ప్రతి 24 గంటలకు 245 టిన్నుల నూనెనిచ్చును. బారెల్ పరిమాణము 33'' × 7''
ఇండియా యందంతట 600 ఎక్సుపెల్లర్లకు పైగా పనిచేయుచున్నవి.
పై ఎక్సుపెల్లర్లకు తగిన బాయిలర్లు, ఫిల్టర్లు తయారుచేయబడుచున్నవి.
వివరాలకు యేజెంట్లును కలుసుకోండి: ఎస్. నాగప్ప & సన్సు, గడగ్
—: తయారుచేయువారు :—
శ్రీ శక్తి ఇంజనీరింగ్ వర్క్సు ప్రైవేట్ లిమిటెడ్.,
ప్రతాప్ నగర్, బరోడా-4.
ఫోన్ నెం: 2508, 2047. "తంతి: Shakti"

సర్వరాయపేట మునిసిపాలిటి

టెండరు నోటీసు

క్రింద కనబరచిన పనులకు సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకముచేసిన వారిచేగాని లేక వారిచే అధికారము పొందినవారిచేగాని తే 20-3-1961 మ॥ 12 గంటల మొదలు సాయంత్రం 4 గంటలవరకు తీసుకొనబడును. ఒక్కొక్క పనికి సంబంధించిన టెండరుపత్రములు, షెడ్యూళ్లు కావలసినవారు సెట్టు 1టికి రు. 10/- చొప్పున పా॥ 5 గంటలలోగా మునిసిపల్ ఖజానాలో చెల్లించి పొందవచ్చును.

పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ప్రథమ ధరావత్తు
1. మునిసిపల్ హైస్కూలు బిల్డింగులోని 'ఎ' బ్లాకుయొక్క క్రింది, పై అంతస్థులను కట్టుట	55,400/-	1,885/-
2. మునిసిపల్ హైస్కూలు బిల్డింగులోని 'బి' బ్లాకుయొక్క క్రింది, పై అంతస్థులను కట్టుట	55,400/-	1,885/-
3. మునిసిపల్ హైస్కూలు బిల్డింగులోని 'సి' బ్లాకుయొక్క క్రింది, పై అంతస్థులను కట్టుట	83,600/-	2,090/-
4. మునిసిపల్ హైస్కూలు బిల్డింగులోని స్టేజి మేట్లు కట్టుట	7,800/-	183/-

షరా: విజయవంతుడైన టెండరరు 2½% టెండరు మొత్తమును మరల చెల్లించవలెను.

మునిసిపల్ ఆఫీసు, సర్వరాయపేట, 6-3-61. } కె. సత్యనారాయణ, కమిషనరు.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం. 35

డివిజనల్ సూపరింటెండెంట్, దక్షిణరైల్వే, విజయవాడవారు ఈక్రింద తెలిపిన పనులకు సీలువేసిన టెండర్లను, 27-3-61 వ తేదీ మ॥ 12 గం॥లకు మించకుండా చేరునట్లు పంపగోరుచున్నారు.

వరుస నెం.	పని వివరము	కంట్రాక్టు సుమారు మొత్తము	చెల్లించవలసిన ధరావత్తు
1.	ఉలవపాడు - నీటి యేర్పాటులకు అభివృద్ధి పనులు	రు. 1,05,754	రు. 3,173
2.	విజయవాడ - వాల్తేరు సెక్షన్‌లో కంకరకొరత భర్తీచేయుటకు 440/2 మైలునుండి 443/2 మైలు వరకు గల మార్గము పొడుగునా 1½'' గుండ్రని గ్రనైట్ రాతి కంకర సప్లయి చేయుట	76,000	2,280

గమనిక: (1) టెండరు ఫారములు విక్రయించుటకు ఆఖరు తేదీ: 23-3-61 మ॥ 3 గంటలకు.
(2) చీఫ్ క్యాషియర్, మద్రాసు, లేక డివిజనల్ పేమాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ వారికి రొక్కమైన సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది: 24-3-61 మ॥ 12 గంటలు.
(3) చీఫ్ క్యాషియరు, దక్షిణ రైల్వే, మద్రాసు లేక డివిజనల్ పేమాస్టరు, దక్షిణ రైల్వే విజయవాడ, లేక యీ దక్షిణ రైల్వే మీది యే స్టేషనుమాస్టరుకు గాని టెండరు ఫారము ఖరీదు క్రింద ఒక్కొక్క పనికి రు 10/- చెల్లించి పొందిన రసీదును దాఖలు చేసి, డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు బ్రాంచి) విజయవాడవారినుండి టెండరు ఫారములు పొందవచ్చును.
(5) టెండరు ఫారములకు చెల్లించిన సొమ్ము యే పద్ధతిలోను తిరుగు జమరాదు. ఇతర వివరములు డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు బ్రాంచి), దక్షిణ రైల్వే, విజయవాడ వారినుండి పొందవచ్చును.

ప్లాట్ అమ్మకము

కోడంబాకం పులియురుపురం మెయిన్ రోడ్డులో అన్ని సౌకర్యములతో, ప్లడ్డయోలకిదగ్గరగా, ఎన్.టి.రామారావు గారి యింటిప్రక్కనవున్న ప్లాట్ నెం. 7 రెండు గ్రౌండ్లు గ్రౌండ్ 1 టికి రు 3000 మాత్రమే. వై. ఎన్. కర్మ, 20, రామానుజం స్ట్రీట్, మద్రాసు-17.

ప్రకటన

పోలవరంతాలూకా, కన్నాపురం గ్రామంలోని పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు వారి గెడా గారట య్య హైస్కూలు హాస్టల్కు చెందిన యు.15లు వి స్తీర్ణముగల పల్లపు భూములకున్న 1871 నుండి 1875 ఫసలీ వరకు అనగా 1961-62 నుండి 1965-66వరకు 5 సంవత్సరములకు పాసుచేయు హక్కు ది. 8-4-61 నేదీన కొయ్యనగూడెంలో సదగు ఉన్నత పాఠశాలయందు సాయంత్రము 8 గంటలకు జిల్లా పరిషత్తు డిప్యూటీ శిక్షకులరీగారినే కలము వేయబడును. వేలము షరతులు జిల్లా పరిషత్తు ఆఫీసునుండిగాని, జిల్లా పరిషత్తు రిజస్ట్రార్ ఆఫీసుగారిదగ్గరనుండి గాని లేక పై నదహారింపబడిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని వద్దనుండి గాని పొందవచ్చును.

(సం) అదిల్ బేగ్,
కార్యదర్శి, జిల్లాపరిషత్.

స్మాల్ కాస్ కోర్టు, మద్రాస్.

దావా నెంబరు 7909/60
వాది: కె. ఎన్. బోజ్
ప్రతివాది: మిస్. జవరాజమ్మ

వాది, ప్రతివాదినుండి రు. 272-00 రాబట్టుకొన దాఖలుచేసిన పైదావా ప్రతివాది హాజరు నిమిత్తమై 24-3-61 తేదీకి అడిషనల్ 4వ జడ్జి కోర్టులో విచారింపబడును.

ఎం. రఘుచందర్,
వాది అడ్వకేట్.

టెండరు నోటీసు

నిర్ణయించిన ఫారములో (1) ప్రింటింగు అండ్ బైడింగు పనులకున్ను, (2) 1961-62 సం॥లకు కావలసిన పకువుల, బండ్ల నెంబరు బిళ్ళలు సప్లయి చేయుటకున్ను సీలువేసిన టెండర్లు 23-3-61 తేదీ సా॥ 4 గం॥లవరకు దాఖలు చేసికొనబడును. పై 1, 2 టెండరు ఫారముల ఖరీదు ఒక్కొక్కటి రు. 1/- టెండరు డిపాజిటు ఒక్కొక్కదానికి రు. 25. (సం) పి. నాగభూషణరావు, మునిసిపల్ కమిషనరు, విజయనగరం.

సెంట్రల్ ఎక్సైజ్ కలెక్ట్ రేట్, మద్రాస్

కర్పూరము, 7ఓ క్లాక్ బ్లేడ్లు, స్పార్క్ ప్లగ్గులు, ధాన్యము, గడియారములు టేబిల్ క్లాకులు, సిగరెట్లు, సిగరెట్ లైటర్లు, లిక్విడ్ గోల్డు, ఫౌంటెన్ కలములు, ఇమిటేషన్ నగలు, ప్రత్తి, శిల్పు వస్త్రములు లిక్కరు, మరియు అనేక యితర సామగ్రి 20-3-61 తేదీన మరియు అటు తరువాత దినములలోను, మధ్యాహ్నం 2 గంటలనుండి బహిరంగ వేలములో, నెం.15 హిరింగ్ టన్ రోడ్, చెట్ పట్, మద్రాసు-31 నందలి సెంట్రల్ ఎక్సైజ్ కలెక్టరు వారి ఆఫీసులో విక్రయింపబడును విక్రయము షరతులు, నిబంధనలున్ను, విక్రయింపబడే సామగ్రి వివరముల పట్టియు, కావలసినవారు, పైఆఫీసులోని సూపరింటెండెంటు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, ఎక్సైజ్ ప్రివెంటివ్, వారినుండి పొందవలెను. DA 457(47)

రబ్బరు బోర్డు

ప్రకటన

1961 ఏప్రిల్ 1 వ తేదీనుండి, ఇండియాలో తయారయ్యే రబ్బరు మొత్తముపైన కిలోగ్రాము 1 టికి 80 నయా పైసల వంతున సెస్సు విధించి రబ్బరు తయారు చేయువారినుండి వసూలుచేయబడుననియు, పోల్ క్లెయిమ్ పైమొత్తము మామూలుప్రకారము సెస్సులు విధింపబడి, ప్రొడ్యూసర్లనుండి వసూలు చేయబడుననియు, యీ ప్రకటన ద్వారా ప్రొడ్యూసర్లు, డీలర్లు, మాన్యుఫాక్చరర్లందరకు తెలియపర్చడమైనది. లైసెన్సు దిగ్వసముగా విధింపబడకుండుటకు, ప్రొడ్యూసర్లు డీలర్లు అందరు తమవద్ద 1961 ఏప్రిల్ 1 వ తేదీ నాటికి ముందున్న స్టాకునంతయు విక్రయింపవలెనని సలహా యివ్వడమైనది. అటుపైన 1 యేప్రిల్ నుండి, ప్రస్తుతపు కంట్రోలు రేటునకే, కిల్లోగ్రాము 1 టికి విధింపబడు 18.8 నయాపైసలు మినహాయింపబడిన మొత్తమునకు పొందగలరు. 1961 యేప్రిల్ 1 వ తేదీ తరువాత వారి వద్ద నిల్వయున్న స్టాకు, ఆ తేదీనగాని దరిమిలానగాని మాన్యుఫ్యాక్చరర్లకే విక్రయింపబడునని, నమ్మదగిన నిదర్శనము చూపినచో పన్ను విధింపునుండి మినహాయింపబడును.

రబ్బరు ప్రొడ్యూసర్లు, డీలర్లు అందరు తమవద్ద 1961 ఫిబ్రవరి 28 వ తేదీన 1961 మార్చి 31 వ తేదీన వ్యాపారము పూర్తియైన తరువాత తమవద్ద నిల్వయుండే సరకుల వివరమును ప్రకటింపవలెను. మాన్యుఫ్యాక్చరర్లందరు 1961 మార్చి 31 వ తేదీ వ్యాపారము పూర్తియైన తరువాత తమవద్దగల సరకు వివరము ప్రకటింపవలెను పైనిల్వ స్టాకుల స్టేటుమెంటును కార్యదర్శి రబ్బరు బోర్డు, కొట్టాయము, వారికి 1-4-61 మరియు 1-5-61 తేదీలకుమించకుండా బహుసంక్రమమున దాఖలు చేసికొనవలెను. మాన్యుఫ్యాక్చరర్లు రబ్బరు బోర్డునకు దాఖలు చేయవలసిన వివరములు తెలుపుటకై భారత ప్రభుత్వము ఒక నిర్ణీతఫారం 'ఎం' తయారుచేసియున్నారు. అందులో పన్ను విధింపుకై అవసరములను తెలిసికొనుటకు గాను, మాన్యుఫ్యాక్చరర్లు తాము కొన్నట్టియు లేక యితర విధముల పొందినట్టియు రబ్బరు మొత్తమును ఏప్రిల్ నుండి సెప్టెంబరువరకు మరియు అక్టోబరు నుండి మార్చివరకు ఆరేసి నెలలలో ఉపయోగించుకొన్న రబ్బరును వివరము గా తెలువవలసియున్నది. ఈ రిటర్నులు వీరు రబ్బరు ఆక్టు మరియు రూల్సు క్రింది విధింపబడినవారి పంపుకొనే రిటర్నులు గాక అదనముగా పంపుకొనవలెను.

నిర్ణయించిన తేదీలలో సరియైన, పూర్తి వివరములతో స్టేటుమెంటు పంపుకొననిచో, అది దోషముగా భావించి, రబ్బరు ఆక్టుప్రకారం శిక్షింపవిధింపబడును.

(సం) కే. బి. వారియర్,
చైర్మన్, రబ్బరుబోర్డు, కొట్టాయం
28-2-61

[No. (CM) 12/ర 60]
DA. 1085(9)/60

శతరంగం

జాతీయహాకీ సెమిఫైనల్‌లో సర్వీసెస్ పై పంజాబ్ గెల్పు

హైదరాబాద్, మార్చి, 12: జాతీయ హాకీ ఛాంపియన్ షిప్ రెండవ సెమిఫైనల్‌లో ఇవ్వాళ, ఇంతకుముందు ఛాంపియన్స్‌గా వున్న సర్వీసెస్ జట్టు పంజాబు జట్టుచేతిలో పరాజయం పొందింది.

ఆట ఆఖరు కావటానికి ఒక అరనిమిషం మాత్రమే వున్నప్పుడు ఇన్‌సైడ్ లెఫ్ట్ ఉద్దాంసింగ్ కొట్టిన గోలుతో పంజాబ్ మొత్తం 3 గోలులు చేసింది. సర్వీసెస్ 2 గోలులు మాత్రమే చేసింది. పంజాబ్ ఇక రైల్వేస్‌తో ఫైనల్ ఆడుతుంది.

పంజాబ్ ఈ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరటం 1954 తర్వాత ఇదే. ఆ సంవత్సరం కూడా పంజాబు ఇక్కడే సర్వీసెస్ జట్టునే ఇప్పటిలా ఒక్కగోలు తేడాతోనే ఓడించింది. ఇది చూడటానికి కొంచెం ఓద్యంగానే వుంటుంది.

నిజానికి ఇవాళ్టి ఆటతీరునుబట్టి చూస్తే సర్వీసెస్‌జట్టు గెలవవలసిందే కాని వారి రక్షణ విభాగంలోనివారి పొరపాట్లవల్లనే అయిన మూడు గోలులూ అయాయి. పార్వర్డులూ, గోల్‌కీపరూ చాలా బాగా ఆడారు.

పంజాబు ఎక్కడ గెలుస్తుందిలే అని వారి తరపువారే ఆట ప్రారంభం కాకముందే అనుకొన్నారు. కాని ఒలింపిక్ ఆటగాడు ఉద్దాంసింగ్ తన చాతుర్యం పినరంత కూడా తగ్గలేదని నిరూపించాడు. బంతి చేతికి అందీఅందటంతోటే ప్రతి కక్షణము తప్పించుకొని, దానిని ముందుకు తీసుకుపోవటంలో అతని చాకచక్యం ప్రేక్షకులను ఆలరించింది. తోటి వారిలో దాదాపు అంతా అతనికి మంచి సహకారమిచ్చి ఈ విజయానికి దోహదమయారు.

పంజాబు జట్టు: రాజకుమార్, ధరమ్ సింగ్, సుర్జీతుసింగ్, రాజేంద్రఘటియా, చరణ్ జీతుసింగ్, రాజీందర్‌సింగ్ మదనమోహన్‌సింగ్, గురుదేవ్‌సింగ్, హర్బిందర్‌సింగ్, ఉద్దాంసింగ్, దర్శన్‌సింగ్.

సర్వీసెస్ జట్టు: లక్ష్మణమూర్తి, న్యాథా సింగ్, దేశముఖ్, రవీందర్‌సింగ్, బన్‌సిండే, డోగ్రా, పీటర్, జస్వంత్ సింగ్, మాన్యుల్, టోప్పో

అంపైర్లు: పి. ఎల్. జైన్, వి.వి. నాయుడు.

సంజీవి మెమోరియల్ టెన్నిస్ టూర్నమెంటు

ఏలూరు, మార్చి 11: ఏలూరు క్లబ్బు వారి ఆధ్వర్యాన జరపబడుచున్న సంజీవి మెమోరియల్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ టెన్నిస్ టోర్నమెంట్సులో మొన్ని, నిన్న ఈక్రింది పోటీలు జరిగాయి.

మొదటి రోజు సింగిల్సు:—జె. వి. సత్యనారాయణ (విజయవాడ) 2—2, 6—1 తో డి. ఎస్. ఎస్. మూర్తి (ఏలూరు) ఓడించారు.

ఫుకోడాన్ (కోలారు గోల్డుఫీల్డు) 6—0, 6—1 తో అప్పారావు (విజయవాడ) ను చోడించారు. జె. గోపాలరావు (నరసారావుపేట) 6—3, 6—2 తో కె. సత్యనారాయణరావు (విజయవాడ)ను ఓడించారు.

సుదర్శనం (హైదరాబాద్) 6—1, 6—2 తో ఎం. ఎస్. శాస్త్రి (నరసరావుపేట)ను చోడించారు. పి. రామకృష్ణారావు (మీలురు) 6—4 6—0 తో నటరాజమూర్తి)ని చోడించారు.

భారతప్రభుత్వము

ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

టెండరు నెం. Con/3/61/B

గుంతకల్లునందలి సెంట్రల్ స్టోరేజి గిడ్డంగులలో ఆహారధాన్యములు, పిండి, పంచదార, యెఱుపులు, యింకా యితర సరకులు, గోనె ట్వయిన్ బేళ్లు ఒక యేడాదికాలము ప్రభుత్వం నిర్ణయించే తేదీనుండి హాండిలుచేయుటకు లేబరు/రవాణా కంట్రాక్టర్లను నియమించుటకై భారత అధ్యక్షుని తరపున సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు రీజనల్ డైరెక్టర్ (ఫుడ్) దక్షిణ ప్రాంతము "మంగళ్ విలాస్"20, లక్ అవెన్యు, మైలాపూరు-4 వారిచే 27-3-61 తేదీ సా॥ 4 గంటలకు అందునట్లు పంపవలెను. ఈ ఫారములుయితరులకు మార్చకూడదు. ఫారము 1టికి రు 5 లు చెల్లించి పొందవలెను. (ఈ సొమ్ము తిరుగురాదు) ఫారమునకై చెల్లించిపొందిన రసీదును టెండరుకు జతపర్చని టెండర్లు నిరాకరింపబడును.

DA 540(24)60

బహిరంగ ప్రకటన

ఆంధ్ర కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సు లిమిటెడ్, గుంతకల్లు వారికి చెందిన యీ క్రింది వివరముల లారీ 3-4-61 వ తేదీ మ॥ 8 గం॥లకు మిల్లు ప్రాంతములో యీ క్రింది సంతకము దారుచే విక్రయింపబడును.

1. రిజిస్టరు నెంబరు: ఎ. పి. ఎ. 662
2. మేక్ అండ్ టైప్: డాడ్జ్ హెవీ డ్యూటీ
3. మాడల్: 1948
4. ఇంజను: పెర్కిన్స్ డీసెల్.

ఇతర వివరములు కావలసినవారు యీ క్రింది సంతకముదారునుండి ఉ॥ 11 గం॥లనుండి సా॥ 4 గంటలమధ్య పొందవచ్చును. బండినికూడా అదేకాలములో తనిఖీ చేసికొనవచ్చును. వేలములో పాల్గొనదలచినవారు, క్రింది సంతకము దాగు చేలంనాడు విధించు షరతులకు అంగీకరింపవలెను.

(సం) ఎం. కే. రామారావు,
జనరల్ మేనేజరు.

హైదరాబాద్ వార్తలు:

మహబూబ్ నగర్ జిల్లాలో ఆదర్శ గ్రామం; భద్రాచలం యాత్రికులకు హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13: మహబూబ్ నగరం జిల్లా కల్వకుర్తి బ్లాకులోని మిడ్జిలి ఆదర్శ గ్రామంగాను, అలంపురం గ్రామ స్థాయి కార్యకర్త శ్రీ తిమ్మోతి ఆదర్శ కార్యకర్తగాను నిర్ణయించబడినారు.

* * *

1961 ఫిబ్రవరిలో 34640 మంది నాగార్జునసాగర్ ప్రాజెక్టును దర్శించారు.

* * *

శ్రీరామనవమికి భద్రాచలం వెళ్లేవారు భద్రాచలం చేరగానే దగ్గరవున్న డిప్పెంసరీకి వెళ్లి ఉచితముగా పేసే కలరా, మశూచి నిరోధక టీకాలు వేయించుకోవలసిందిగా యాత్రికులను ప్రజారోగ్యశాఖవారు హెచ్చరిస్తున్నారు.

* * *

1959 డిసెంబరునుండి 1960 నవంబరు వరకు 15 పాఠశాలల్లో పైతరగతులు తెరవడానికి మహబూబ్‌నగరంజిల్లా ప్రజలు రు. 22,000 ల నగదు, లంయిదు యకరాల భూమి, బల్లలు, ఇతర పరికరాలు ఇచ్చారు.

* * *

తుని పురపాలక సంఘం

తూర్పుగోదావరిజిల్లా, తుని పురపాలక సంఘం ప్రత్యేకాధికారి పదవికాల పరిమితి 1961 ఏప్రిల్ 1 నుండి మరో ఆరు నెలలపాటు అంటే 1961 సెప్టెంబరు 30 వరకు లేదా అధ్యక్షునితోనాటో ఎన్నికల తతంగం పూర్తయేంతవరకు యేది ముందయితే అంతవరకు పొడిగిస్తూ, ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

సముద్రంవైపు కాల్వల అధ్యాయం

మార్చి 18 నుండి 21 వరకు విశాఖపట్నం సమీపంలో నిర్ణీతప్రాంతంలో సముద్రం వైపు తుపాకి కాల్వల అధ్యాయం కొనసాగించుకోడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

పోరుఫోలియో మార్పు

మంత్రివర్గంనుంచి మార్చి 2 న శ్రీ ఎం. వల్లంరాజు రాజీనామాను ఆమోదించటంతో అడవులు, మత్స్య, పశుగణాభివృద్ధి శాఖలు ముఖ్యమంత్రికి నప్పగించబడినవి.

గ్రామాల మార్పిడి

నత్తనల్లి తాలూకా ఫిరంగిపురం ఫిర్కాలోని వెలుదర్తిపాడు అనే గ్రామాన్ని, దాని శివారు ఆయిన నరిపూడిని ఆ ఫిర్కానుంచి విడదీసి గుంటూరు ఫిర్కాలో చేర్చడానికీ, లింగంగుంట గ్రామాన్ని ఫిరంగిపురం ఫిర్కానుంచి విడదీసి నత్తనల్లి తాలూకా పెద కూరపాడు ఫిర్కాలో చేర్చడానికి ప్రభుత్వం ఆదేశించింది. శంకూర్పులు 1961 జూలై 1వ తేదీనుంచి అమల్లోనికి వస్తాయి.

పొందూరులో సేట్ బ్యాంక్ పే ఆఫీసు

రిజర్వు బ్యాంకు డిపూటీ గవర్నర్ శ్రీ వెంకటప్పయ్య హామీ

శ్రీకాకుళం, మార్చి 12: రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల రిజిస్ట్రారు శ్రీ చంద్రశేఖర్, రిజర్వు బ్యాంకులకు డిప్యూటీ చీఫ్ ఆఫీసర్ శ్రీ టి. ఎస్. రావు, కేంద్ర భూమి తనఖాబ్యాంకు కార్యదర్శి శ్రీ దత్తాత్రేయులు, విజయనగరం సెంట్రల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, శ్రీకాకుళం సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షుడు శ్రీ బొడ్డేపల్లి రాజగోపాలరావు ప్రభృతులు, నిన్న యిక్కడికి వచ్చినప్పుడు శ్రీ సనపాల అప్పారావు తమ మిల్లు వద్ద వారికి స్వాగతం చెప్పారు. శ్రీ అప్పారావు, పొందూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పాలిసెట్టి సూర్యం శ్రీ వెంకటప్పయ్యగారికి, తదితర ప్రముఖులకు పూలమాలలు వేశారు. తరువాత శ్రీ అప్పారావు ఏర్పాటుచేసిన టేపీటివిందులో రాష్ట్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కానిన బవరాజు, స్థానిక దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షుడు శ్రీ తమ్మెన సూర్యం, పొందూరు మిల్లర్లు, వర్తకుల సంఘం కార్యదర్శి శ్రీ గుడెసా రామకృష్ణంను పరిచయం చేశారు.

తరువాత శ్రీ వెంకటప్పయ్య ప్రభృతులు ఆంధ్ర ఖాదీ కార్మిక శాఖాభివృద్ధి సంఘాన్ని దర్శించారు. సంఘం అధ్యక్షుడు శ్రీ మద్దిల అప్పారావు వారికి స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు.

100 నుంచి 200 పుంజం వరకు పడుకుతున్న దాదాపు 30 మంది స్త్రీల పని తనాన్ని ప్రశంసించి వారికి మజూరీలు ఏవిధంగా యిస్తున్నదీ ఆయన అడిగి తెలుసుకున్నారు.

మేనేజరు శ్రీ పి. సత్యనారాయణ వినతి పత్రం సమర్పించారు. శ్రీ వెంకటప్పయ్య తెలుగులో మాట్లాడుతూ దేశం అంతటా ప్రసిద్ధి చెందిన పొందూరు ఖాదీ వస్త్రాన్ని ప్రశంసించారు. ఈ పరిశ్రమ అభివృద్ధికి తాను చేయగలిగిన సహాయం చేస్తానని వాగ్దానం చేశారు.

పొయిబాబా చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ బి. మల్లిభార్జునరావు, డిప్యూటీగవర్నరుకు విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ, 1942 నుంచి తాము ఎదుర్కొంటున్న యిబ్బందులను పేర్కొన్నారు. తమ సంఘం భవనానికి 3600 చదరపు గజాల స్థలాన్ని కేటరించాలని వెవుతూ, భవన నిర్మాణానికి తోడ్పడవలసినదిగా కోరారు. శ్రీ వెంకటప్పయ్య ఉచితరీతిని సమాధానం చెప్పారు. తరువాత పొందూరు మిల్లు వర్తకుల సంఘం అధ్యక్షులు శ్రీ జి. కృష్ణమర్లాక వినతి పత్రం సమర్పిస్తూ పొందూరులో వ్యాపారము, స్టేట్‌బ్యాంకు లావాదేవీల దృష్ట్యా అక్కడ స్టేట్‌బ్యాంక్ 'పే ఆఫీసు' ఒకదానిని ఏర్పాటు చేయవలసినదిగా కోరారు.

దాదాపు డజను మిల్లులు, తదితర వ్యాపార సంస్థలు ఉన్న పొందూరులో 'పే ఆఫీసు' ఏర్పాటు చేయిస్తానని శ్రీ వెంకటప్పయ్య వాగ్దానం చేశారు.

రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్

హైదరాబాద్, మార్చి 11: రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నరు శ్రీ బుర్రా వెంకటప్పయ్య ఈ నెల 8 వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తూ వివిధ సహకార సంస్థలను పరిశీలిస్తున్నారు. 20 వ తేదీ వరకు జరిగే తన పర్యటలో ఏలూరులో సాంద్ర వ్యవసాయకృషికి సంబంధించిన సమస్యలను చర్చిస్తారు.

నాన్ గెజెటెడ్ ఉద్యోగుల సమావేశం

మద్రాసు, మార్చి 13: ఆంధ్రప్రదేశ్ నాన్-గెజెటెడ్ ఉద్యోగుల సంఘం వార్షిక సమావేశము మార్చి 26 నుంచి 29 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది. 26 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య సమావేశమును ప్రారంభిస్తారు.

పంత్ మృతి: హరిజనసంఘం సంతాపం

మద్రాసు, మార్చి 13: ఆంధ్ర భారతి హరిజన సంఘం సభ్యులు ఈనెల 8 వ తేదీన శ్రీ కె. జి. విలియమ్స్ అధ్యక్షతలోను సమావేశమై కేంద్ర జేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ మృతికి సంతాపము, వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ తీర్మానం చేశారు.

హిందుస్థాన్ లివర్ లిమిటెడ్

మద్రాసు, మార్చి 11: 1960 డిసెంబరు 31 వ తేదీతో అంతమైన సంవత్సరానికి సవ్వలు క్రింద రు. 208 లక్షల మినహాయింపు పోను హిందూస్థాన్ లివర్ లిమిటెడ్‌కు రు. 250 లక్షల నికరలాభం తేలింది. నాలుకు రు. 2.60 లు డివిడెండు ప్రకటించవలసిందిగా ఏప్రిల్ 18 న జరిగే వార్షిక సర్వసభ్య సమావేశానికి సిఫారసు చేయాలని డైరెక్టర్లు నిర్ణయించారు.

నూతన వార్తలు

హైదరాబాద

హైదరాబాద్, మార్చి 13

శ్రీ కొత్తూరు పీఠయ్యగారు, ఉస్మాన్‌గంజి హైదరాబాదు.

1	సన్నబియ్యం	66/74
2	దొడ్డుబియ్యం	53/54
3	అక్కుళ్ళు బియ్యం	55/57
4	నంబర 19 బియ్యం	56/57.50
5	గొట్టిబియ్యం	
6	నెం. 24 బియ్యం	66/67.00
7	ఎస్. కె. కే. బియ్యం	62/65
8	కుసుమ బియ్యం	55/59
9	కె 12 బియ్యం	60/61
10	ఢిల్లీ భోగాలుబియ్యం	60/61
11	తెల్ల జొన్నలు	41/42.50
12	వాష్ జొన్నలు	30/33.50
13	పచ్చ జొన్నలు	34.50/35
14	పసుపు	85/90
15	కందులు	40/41
16	ఎర్ర కందులు	36.50
17	పెసలు	54/58
18	మినుములు	53.00/54.00
19	లంకలు	32
20	శనగలు	49.00/51
21	ఉలవలు	31.25/32.00
22	బెల్లము	29/40
23	మిర్చి	95/145
24	చింతపండు	50/70
25	ఉల్లిగడ్డ	15/18
26	గోధుమలు	56/60
27	ఎర్ర గోధుమలు	50/54.00
28	కుక్క గోధుమలు	58/60
29	కుసుమలు	56.00/57
30	నువ్వులు	130/145
31	ఇలాతి పలుకు చిన్నవి	87/90.50
32	ఇలాతి పప్పు పెద్దది	118/119
33	అముదాలు	66.00/66.50
34	పత్తిగింజలు	33.50
35	నూనె	23,00
36	పెద్ద కందిపప్పు	55.00/56.00
37	చిన్న కందిపప్పు	50/52.50
38	పెసరపప్పు	71/72
39	శనగ పప్పు	72/73
40	నీవ శనగపప్పు	57.62
41	మినపప్పు	45/46
42	లంక పప్పు	40/42
43	ధనియాలు	85/95
44	ఇలాతికాయ	

బంగారు మార్కెట్

హైదరాబాద్, మార్చి 13: సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిద్ధి యాంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	141.75
2. ఆభరణ నీవులు	142,00
3. వెండి	94.00
4. వెండి 100 తులాలు	241.50
5. " చిల్లర తులం	2.44

బొంబాయి మార్కెట్

బొంబాయి, మార్చి 13:

వెండి రెడి	రు. 208—90
బంగారం రెడి	రు. 122—70
వెండి	రు. 94—50

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, మార్చి 10:

మే వాయిదా ధరలు	ఈవేళ ఇంతకు ముందు
ప్రారంభం ధర	33.25
ముగింపు ధర	33.27

మద్రాసు

మద్రాసు, మార్చి 13:

నవరసు (8 గ్రాములు)	రు. 96.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 126.50
మూసా బంగారం 10 గ్రాములు	రు. 122-00
వెండి దిమ్మెలు రెడి (1 కిలోగ్రాము)	రు. 210-00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2.20

వేరుశెనగ నూనె (226.66 కిలోగ్రాము)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3 యస్. యస్. ఎ. రెడి రు. 490

ఆముదం (226.80 కిలోగ్రాము)

తిరువత్తూరు ర

పంజాబులో డాక్టర్ల కొరత

ఇతర రాష్ట్రాలనుంచి తెప్పించుకొనే యత్నం

కురుక్షేత్ర, మార్చి 12: పంజాబు ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆస్పత్రులకు, డిస్పెన్సరీలకు సుమారు 400 మంది డాక్టర్లకొరత ఏర్పడిందని తెలియజేశారు.

ఇతర రాష్ట్రాలలోని వైద్యులకు అధిక వేతనములనిచ్చి పంజాబుకు రప్పించుకొనే విషయం ప్రభుత్వమాలోచిస్తున్నదని శ్రీ కైరాన్ వెల్లడించారు. ఈ లోపుగా ప్రస్తుతకొతనిని తీర్చడానికిగాను వైద్య పాఠశాలలు కొన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, ఎంగువల్లనంటే ఒక్కసారిగా కొన్ని వైద్యకళాశాలను ప్రారంభించడం సాధ్యంకాని విషయమని శ్రీ కైరాన్ తెలిపారు.

వైద్యశాఖనుకూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కైరాన్ కురుక్షేత్ర విశ్వవిద్యాలయావరణలో రూ 3 లక్షుల ఖర్చుతో కట్టబోయే ఆస్పత్రికి శంకుస్థాపన జేశారు.

నారాయణపేట పురపాలక సంఘం

ఎన్నికల కార్యక్రమం

నారాయణ్ పేట, మార్చి 13:— నారాయణ్ పేట నగర మునిసిపాలిటీకి ఎన్నికలు జరపాలని నిశ్చయించి నారాయణపేట రిన్యూ డివిజనల్ ఆఫీసరను రిటర్నింగ్ ఆఫీసరుగా నియమించారు.

ఎన్నికకు ఈ క్రింది కార్యక్రమం నిర్ణయించారు:

నామినేషనులకు ఆఖరు తేదీ మార్చి 20; పరిశీలన మార్చి 22; అప్పీళ్లు లేనప్పుడు ఉపసంహరణలకు మార్చి 28; అప్పీళ్లు వున్నప్పుడు ఉపసంహరణకు ఆఖరు తేదీ ఏప్రిల్ 12, పోలింగ్ ఏప్రిల్ 26, ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 27.

మొరాకో అడవి జాతులపై కాల్పులు

అల్జీర్స్, మార్చి 12: "జాతీయ విమోచన సమితి" దళంవారు పశ్చిమ మొరాకో ప్రాంతంలో కొందరు అడవి జాతివారు అల్జీరియాలో ప్రవేశించడానికి ప్రయత్నించగా వారిపై కాల్పులు పాల్పించారు. వారిలో 17 మంది అడవిజాతివారు చనిపోయారు. ఈ సంఘటన అల్జీరియా ప్రాంతంలో జరిగింది.

ఇది ఇలావుండగా, మొరాకోలోని 300 మంది తిరుగుబాటుదారులు ఓరుగా ప్రాంతంలో తలదాచుకున్నారు.

విందులో సారాత్రాగి ఏడుగురి మరణం

సైగోన్, మార్చి 12: సైగోన్‌లోని ముక్తాదారా ప్రాంతంలో వారాంతపు విందులో సారాయి త్రాగి ఏడుగురు ఆగంతకులు చనిపోయారు. మరి 11 మంది పరిస్థితి తీవ్రంగా వుండటంవల్ల ఆస్పత్రిలో చేర్చారు.

ఫిజీ దీవులనుంచి వచ్చిన ఒక ప్రతినిధివర్గం సభ్యులు ఈమధ్య ప్రధాని నెహ్రూను దర్శించారు.

సహకార సంఘాల వ్యాప్తితో వైశ్యుల వ్యాపారాలకు ప్రమాదం

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభలో కృష్ణయ్యశెట్టి హెచ్చరిక

జనగామ, మార్చి 11: "ప్రభుత్వ వాణిజ్యసంస్థపేరుతో ప్రభుత్వమే వ్యాపారంచేస్తూ అన్నిపనులకు సహకారసంఘాలేర్పడాలని ప్రకటిస్తోంది. ఇవి ఏర్పడి బాగావ్యాప్తిస్తే మన వ్యాపారాలు సన్నగిలిపోతాయి. కనుక ఆ విషమస్థితినుంచి తప్పించుకునేందుకు సరియైన మార్గాలు అన్వేషించాలి" అని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ఐదనమహాసభకు అధ్యక్షతవహిస్తూ శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి నేడు ఒకవిజ్ఞప్తి చేశారు.

ప్రారంభంలో ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ చంద్ర నరసింహారాములుశ్రేష్ఠి స్వాగతమిస్తూ ఇలా ప్రసంగించారు:

"భారతదేశములో ఆనాదినుండి ఆసేతు హిమాచల పర్యంతము పేరుకెక్కినటువంటి మన వైశ్యజాతి, ఋగ్వేద, రామాయణ, మహాభారతములలో ప్రశంసల నందుకొని ప్రఖ్యాతిగాంచిన మన వాణిజ్య వ్యాపారములు—ఈ మధ్య కాలములో విద్యా వికాసము లోపించిన కారణమున—మనము స్వాతంత్ర్యము పొందుటమేగాక, మన జాతిలో జన్మించి ప్రపంచప్రఖ్యాతిగాంచి విజయశంఖము లూదిన గుప్త చక్రవర్తులను వినయ విజ్ఞాన వీరత్వములో విశేష ఖ్యాతిగాంచిన విమల మంత్రివర్యులను గూడా మరచిపోవునంతటి దుస్థితి మనకు సంప్రాప్తించినది. మధ్య మధ్య మహాత్మా గాంధి, ఆత్మూరి లక్ష్మీనరసింహా సోమయాజి, పొట్టి శ్రీరాములుగారిలాంటి మహా ప్రవక్తలెందరో మనలో జన్మించి మనలో కష్ట నష్టములకోర్చి మన జాతికేకాక, మన రాష్ట్రమునకేకాక, మన దేశానికే ధృవతారలై వెలుగుచు యావద్భారత జాతికే మార్గదర్శకులై ప్రబోధించినప్పటికి, మనము యీనాటికీ అన్ని రంగాలలో వెనుకబడియున్నాము."

"నేటి పరిస్థితులను గ్రహించక మన వర్గంవారు మూడాచారములను పట్టుకొని ప్రాకులాడుచు కూపస్థ మండూకములవోలె సిద్ధపడుచున్నారు. మనచేతి ధనము మనచేతనే వ్యయమవుతున్నది. కానీ అక్రమమో, సక్రమమో తెలుసుకొనే స్థితి గూడా మనకు లోపించినది. దీనికి కారణము విద్యాలోపమనే చెప్పక తప్పదు."

"ఈ మహాసభలో ఆంధ్రప్రదేశమునకు ఆదర్శప్రాయమగు తీర్మానము గావించి నిద్రాణమైయున్న లోటి సోదరులను మేలుకొలుపుచు మన జాతిని వెన్నాడుచున్న అమాయా పిశాచమును, అన్నైక్యతా భూతమును అంతమొందించు ఉపాయ మాలోచించి మన జాతి ఆనందప్రదముగా, ఐక్యతా పూర్వకముగా పురోగమించునట్లు ప్రోత్సాహము కల్పించుటకు ఈ మహాసభ ద్వారా కృషి జరుగునట్లు తీర్మానించగలందులకు ఆశించి, ఆహ్వానించిన మా ఆశాలతలను చిగురింపచేయగలరని ఆశించుచున్నాను."

అధ్యక్షత వహించిన శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి ఇలా ప్రసంగించారు.

"మహాసభకు నిధులుకాని, శాశ్వత ఆదాయముకాని లేదు. ధనములేనిది ఏ కార్యమును సాధించలేము. కనీనము ప్రచారమునకైనను ద్రవ్యము కావలెను. మన ఆదర్శములను ప్రచారము చేయుటలో మన జాతియొక్క పవిత్రతను, ప్రాముఖ్యమును నిలువబెట్టుకొనుటయే మన ప్రధాన లక్ష్యము గనుక, వానిని సాధించుటకు ద్రవ్యము అత్యవసరముగా కావలసియున్నది."

"మంచిర్యాల మహాసభలో కనీనము ఒక లక్ష రూపాయలనైనను మహాసభ కార్య కలాపములకు సేకరించవలెనని తీర్మానింపబడెను. ధన సేకరణ ఏ విధముగా చేయవలెనను విషయము విరివిగా చర్చించితిమి. ప్రధాన లక్ష్యములనుతెలుపక, కారణములను వివరింపక, ధనసేకరణకు ఉపక్రమించిన ఎడల సహకారము దొరకుననుట సందేహము. (ఆర్యవైశ్య సభ సభకు కార్యాలయము లేదు. జంట నగములలో కల్యాణ మందిరములు లేవు. హైదరాబాద్‌లో ఒక వైశ్య సత్రము కూడ లేదు. ఆర్య వైశ్యజాతికి సంబంధించిన అన్ని కార్యములను సాధించుటకు ఒక భవనము అత్యావశ్యకము. ఆ భవనము మహాసభకు శాశ్వత ఆదాయము లభింపచేయునట్టిదిగా వుండినయెడల అందరికి అంగీకారముగా వుండును."

"జంట నగరములు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యపట్టణములైనందున ఉన్నత న్యాయస్థానమునకును, సెక్రటేరియటు కార్యములకును, ఇంకా ఎన్నో పనులకు మనవారు రావలసియున్నది. అక్కడికి వచ్చినవారు ఏ హోటలునందో విశ్రమించిపోవుటకంటె మనదే ఒక వసతి గృహమున్న యెడల అట్టి వారికి ఉపయోగపడును. మనలో ఐకమత్యము పెంపొందించుటకు సాధ్యమగును. ఆ వసతి గృహమునుండి మహాసభకు ఏటేట కొన్ని వేల రూపాయలు ఆదాయము నిరాటంకముగా రాగలదు. అట్టి భవన పరిసరములందు ఆర్యవైశ్య జాతికి సంబంధించిన అన్ని సంస్థలను నెలకొల్పుటకు ప్రయత్నించవచ్చును. వసతి గృహము, అనుబంధ సంస్థలకు కావలసిన భవనములు నిర్మించుటకు, అను లక్ష్యములను తెలిపి, ద్రవ్యము సేకరింప ప్రయత్నించిన ఎక్కువ కష్టములేక కావలసినంత ద్రవ్యము వసూలు అగునని చాలా మంది అభిప్రాయపడుచున్నారు. ఆ విధముగా శాశ్వతమైన ఆదాయమును సేకరింపకలిగిన ఎడల, పోయినవారి దగ్గరికే మరల మరలపోయి విరాళములకై బ్బంది పెట్టవలసిన అగత్యత తగ్గును. పైన తెలిపినట్టి లక్ష్యములను ఆధారము చేసికొని, ద్రవ్య సేకరణ చేయుట మీ కందరికి అంగీకారమని నేను విశ్వసించుచున్నాను."

"ఆర్యవైశ్యులు కుబేర వంశీయులు, ధనవంతులు అను ప్రతీతి గలదు. కాని ఇప్పటి స్థితి గమనించిన ఎడల ధనవంతులు అని చెప్పుకోగలిగినవారు చాల తక్కువ. మధ్యతరగతివారు, తక్కువ తరగతివారు ఎక్కువ. మనలో ఏ ఒక్క పురుషుని అర్జనపైననే కుటుంబమంతా పోషింపబడుచున్నది. ప్రలిష్మలకు, ఆడంబరములకు ప్రాకులాడే జాతి గనుక మనవారిలో నానాటికి ధనికవర్గముకంటె బీదవర్గము హెచ్చగుచున్నది. అట్టి బీదవారికి వ్యాపారములు చేసికొనుటకు పెట్టుబడి దొరుకుట కష్టమగుచున్నది. ద్రవ్యవంతులు వడ్డీలేక కొంత మూల ధనమును ప్రోగుచేసి ఒక సంస్థ ద్వారా బీదవారికి తక్కువ వడ్డీతో అప్పులు ఇచ్చుటకు సదుపాయములు ఏర్పరచవలెను.

"సంపాదించుటకు ఆరోగ్యము, శక్తిలేనట్టి వారికి ఆర్తరక్షణ సంఘములు ఏర్పాటుచేసి, సానుభూతి తెలుపవలసిన కర్తవ్యము ధనికులపైన వున్నది."

"ప్రస్తుత కాలమున వ్యాజ్యములు, వ్యవహారములు తీర్చుకొనుటకు న్యాయస్థానములకుపోయి అనేకులు కష్ట నష్టములకు గురియగుచున్నారు. వ్యాజ్యమాడుట తేలిక పని గాదు. వ్యాజ్యము పరస్పర వైషమ్యమును వృద్ధిచేయును. మన నైతిక ప్రముఖులలో న్యాయవాది, న్యాయాధిపతి వృత్తినుండి విరమించినవారును, ఇతర వున్నతోద్యోగముల నుండి విరమించి, విశ్రాంతి తీసుకొనువారును గలరు. వారు మంచి పలుకుబడిగలిగి ఆదర్శప్రాయులుగ రాణించుచున్నారు. ఆర్యవైశ్యుల సేవకై సిద్ధముగ నుండువారు ఎందరో ఉన్నారు. వారు అనుభవశాలురు, విద్యావేత్తలు. వారి సహకారము అమూల్యమైనది. మనవారు అవసరమైనవో, తమ తగాదాలను కోర్టులకు పోకుండగనే, అట్టి పెద్దల సాయముతో పరిష్కారము చేసికొనవచ్చును. మన జాతికి సంబంధించిన సమస్యలను గూడ అదే విధముగ పరిష్కరించుకొన వీలగును."

"మనవారిలో గల అభరణ వ్యామోహము, విలువగల వస్త్రములయెడ వ్యామోహము, ఇతర జాతుల వారికి మనయెడగల అసూయకు ముఖ్య కారణములు. మనవారు తమ ఆదాయములో కొంతభాగము మాత్రమే విలువగల నగలకై, చీరలు మొదలైన వాటికి ఖర్చుపెట్టుచున్నను, ఇతర జాతులవారు తమ ఆదాయములో కొంతయైనను మిగుల్చుకొను అలవాటులేక, మనలనుచూచి అసూయాపూరితులగుచున్నారు. ఆలోచించుచూడగా మనవారు పెట్టు ఖర్చులు అనవసరములనియే ఒకింత తోచుచున్నది. ఆడంబరమైన అభరణముల వ్యామోహము, వస్త్రవ్యామోహము కొంత తగ్గించవలసియున్నది. ఈ విషయములో మన సోదరీమణులు మనతో సహకరింపవలయును. వారి సహకారమున్నచో ఎట్టి ఘన కార్యములనైన సాధింపగలుగుదుము."

"గతించిన కాలములో స్త్రీలకు వివాహము చేసికొని సంసార జీవితము గడుపుటయే వారికి వృత్తిగ నుండెడిది. చిన్నతనమునందే వివాహములు సులభముగ జరిగిపోయెడివి. పరిస్థితులు చాలా మారినవి. రాజ్యాంగ శాసన రీత్యా పురుషులకువలె స్త్రీలకు సమాన హక్కులు సంక్రమించినవి. అదిగాక నూతన విజ్ఞాన వికాసము హెచ్చు అయినది. ఈ కారణములవలన ఆడవారికి వివాహము అనే వృత్తి తప్పిపోవుచున్నది. పిల్లలు ఎదిగినకొలది సంబంధములు దొరకుట దుర్లభమగుచున్నది. 20 సంవత్సరములు పైబడి అవివాహితులగువారు ఎందరో ఉన్నారు. అది ఒక భరింపరాని సమస్యగ పరిణమించుచున్నది. తల్లిదండ్రులకు మనశ్శాంతి గూడ సన్నగిల్లుట చూచుచున్నాము. కాలానుసారము మనవారు కూడ తమ కుమార్తెలకు విద్య నభ్యసింపజేయుటయే శ్రేయోదాయకమని తోచుచున్నది. వారికి చరఖా, ఆల్కిక, కుట్టుపని, నేత, డాక్టరు, నర్సులు, ఉపాధ్యాయుల విద్యలను నేర్పించి ఇతరులపైన ఆధారపడకుండునట్లు చేయుట ఉచితముగా వుండును. బాలికలకు వసతి గృహములు ఏర్పాటు చేయవలసిన కాలము సమీపించుచున్నది."

"మన "వాసవీ" కాలమునాటి బాల నగరులు ఆనాడు చిరస్మరణీయమైన స్వచ్ఛంద సేవ యొనరించినట్లు, శ్రీ కన్యకా పురాణము నందు వ్రాయబడియున్నది. ఈనాటి యువకులు ఆనాటి బాలనగరుల ఆదర్శమును ముందుంచుకొని జాతి అభివృద్ధికి, దేశాన్నత్యమునకు పాటుపడవలసిన సమయము ఆసన్నమైనదని గుర్తించి వర్తింపవలయును. యువకుల ఉత్సాహమును వృద్ధిపరచి, వారిచే పనులు చేయించవలసిన బాధ్యత పెద్దవారిపైన, ధనవంతులపైన వున్నది. ఇరువురు కలసి మెలసి పాటుపడిననే జాతి అభివృద్ధికి రాగలదు."

"ప్రభుత్వమువారు బ్యాంకుల నన్నిటిని జాతీయముచేయ సంకల్పించియున్నారు. కొన్ని సంవత్సరములలోపల అనేక బ్యాంకులు పెద్దవానితో చేర్పబడగలవు. దానివలన పెట్టుబడిదారులకును, వాటాదారులకును అనేక లాభములు కలుగును. దేశమునకు ఆర్థికస్థోమత హెచ్చు కాగలదు. ఆర్యవైశ్య ప్రముఖులచే నడుపబడుచున్న బ్యాంకులు కొన్ని గలవు. ఒక బ్యాంకు నిర్వహణలో ప్రముఖపాత్ర కొందరు సోదరులు వహించియున్నారు. వాని నన్నిటిని ఒకటిగ కలిపి నడిపిన తక్షిణ భారతదేశమునందు ఒక అత్యుత్తమ బ్యాంకు స్థాపితము కాగలదు. మన విద్యావంతుల నిరుద్యోగ సమస్య కొంతవరకైన పరిష్కారము కాగలదు. ఈ విషయమును మన నాయకులు గమనింతురు గాక."

"మనము ద్విజులము. మనకు వేదాధికారమున్నది. షోడశకర్మలను వేదోక్త రీతిగా క్రమమైన పద్ధతిలో జరుగుపొనుటకు తగిన ప్రోత్సాహము, ప్రచారము జరుగవలయును."

"తెలివి తేటలలోను, బుద్ధి చతురతలోను మనము ఇతరులకంటె ఎంతమాత్రము తీసిపోము. కాని మనలో ఐకమత్యములేదు."

పశ్చిమ జర్మనీలో భారత రిపబ్లిక్ దినోత్సవం

హైడెన్ హేమ్, గోపింజెన్ (ప. జర్మనీ) లలోని భారతీయులు హైడెన్ హేమ్‌లోని హోస్పిజ్ హోటలులోని డ్రామాహాలులో 26-1-61న భారత రిపబ్లిక్ దినోత్సవం ఘనంగా జరిపినప్పుడు భారతీయులు రఘుపతిరాఘవ రాజారాం పాడుచున్న దృశ్యం. (ఎడమనుండి కుడికి వరుసగా): 1. సుదర్శన్‌కుమార్, 2. పశుపతినాథ్ ఘోషాల్, 3. లాడెరమణయ్య, 4. శ్రీమతి లాడె సుశీలనాదేవి, 5. కేవల్ రమణి, 6. రాజా చారి. వీరందరూ పేపర్ మిల్ మిషనరీ మేన్యుఫేక్చరింగ్ కంపెనీలో ఇంజనీర్లుగా పనిచేస్తున్నారు. శ్రీ లాడె రమణయ్య స్వాగతోపన్యాసం ఇచ్చారు. డా॥ డాక్ మేయరు (హైడెన్‌హేమ్) భారతసంస్కృతిని ఉగ్గడించారు.

బ్రిగేడియర్ కె. ఎ. ఎస్. రాజా

కాంగోకు వెళ్లిన పదాతిదళ నాయకుడు

న్యూఢిల్లీ, మార్చి 13: కాంగోకు భారతపదాతిదళ సేవానిగా వెడుతున్న బ్రిగేడియర్ కొట్టెముక్కుల అలగరాజా సింహప్పరాజా ఈనెల 9వ తేదీన ఎయిర్ ఇండియా ఇంటర్ నేషనల్ విమానంలో రోమ్‌మీదుగా కాంగోకు బయలుదేరి వెళ్ళారు.

మద్రాసు రెజిమెంట్‌కు చెందిన బ్రిగేడియర్ రాజా 1941 డిసెంబరులో సైన్యంలో చేరారు. ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామంలో శ్రీ రాజా బర్మాలో పనిచేశారు. నివేదికలలో వారిపేరు పలుమారు పేర్కొనబడిందికూడా 1945 సెప్టెంబరులో ఆక్రమణ సైన్యాలుగా సింగపూర్‌లో దిగిన మొదటి సైనికదళమునకు ఈయనే నాయకత్వము వహించారు.

దరిమిలా శ్రీ రాజా కాశ్మీరులో సైనికచర్యలకు నాయకత్వము వహించారు. ఇటీవల అస్సాంలో పనిచేశారు. శ్రీ రాజాను నిరుడు సెప్టెంబరులో బ్రిగేడియర్ గా ప్రమోటుచేశారు. అప్పటి నుండి వారు ఒక దళాధిపతిగా వుంటున్నారు.

సమితి సేనలో భాగముగా పంపబడిన భారతీయ దళమునకు ఏర్పాట్లు చేసే నిమిత్తము శ్రీ రాజా పురోగామి బృందముతో ఈజిప్టు వెళ్ళారు. శ్రీ రాజా 1919 జనవరి 9వ తేదీన జన్మించారు.

విజయవాడ పట్టణం అభివృద్ధికి 12 కొత్త పథకాలు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 13: కృష్ణా లంకతో సహా విజయవాడ పట్టణం అభివృద్ధికి సెంబరు 1 పట్టణాభివృద్ధి పథకం క్రింద డిప్యూటీ చీఫ్ టౌన్ ప్లానర్ 12 కొత్తపథకాలను తయారుచేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు శాసనసభలో శ్రీ విశ్వేశ్వరరావుకు చెప్పారు.

ఈ సూచనలు పరిశీలనలో వున్నట్లు కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

పార్వతీపురం పురపాలక సంఘం ఎన్నికలు

శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకు సమాధానము ఇస్తూ వార్డుల విభజన కార్యక్రమం పూర్తిఅయిన తరువాత పార్వతీపురం పురపాలక సంఘానికి ఎన్నికలకు ఏర్పాటు జరుగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

గుంతకిలు నీటిసరఫరా పథకం

నీటి సరఫరా పథకము అభివృద్ధిని గూర్చి గుంతకల్లు పురపాలక సంఘంనుండి ప్రభుత్వానికి సూచనలేమీ అందలేదని శ్రీ సందా నారాయణప్ప (కాం)కు ముఖ్యమంత్రి తెలియజేశారు.

గోనమరిగెడ్డకు సూయిస్

పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు శాసనసభలో విశాఖపట్నం తాలూకా ఉద్దావం ప్రాంతంలో గోనమరిగెడ్డకు ఇడ్డివానిపాలెంవద్ద స్లూయిస్ నిర్మిస్తారని శ్రీ పోతుల గున్నయ్యకు చెప్పారు.

హైదరాబాదు, మార్చి 13: నిన్న ఉదయం గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ నల్గొండజిల్లా, సర్వేల్‌లోని సర్వోదయ ఆశ్రమానికి వెళ్ళి మధ్యాహ్నం తిరిగి వచ్చారు.

తెలుగులో టాగూరు పుస్తకాల ప్రచురణ

సాహిత్య అకాడెమీ కృషి చేస్తున్నదని విద్యామంత్రి ప్రకటన

హైదరాబాదు, మార్చి 13: విశ్వకవి రవీంద్రుని ప్రముఖ రచనలను తెలుగులోకి అనువదించి ప్రచురించాలని ప్రదేశ్ ప్రభుత్వం మొదట అనుకున్నదనీ, అయితే ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ చేపట్టినందున రాష్ట్రప్రభుత్వం విరమించిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభి రామారావు శ్రీ కాళిరెడ్డికి నేటి శాసనసభా సమావేశంలో తెలియచేశారు. అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెప్తూ తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రప్రభుత్వం 1000 సెట్ల అనువాద గ్రంథాలను కొనుగోలుచేయ తలచిందని మంత్రి వెల్లడించారు.

అసభ్య భాషాప్రచురణను నిషేధిస్తూ రాబోయే శాసనసభా సమావేశంలో బిల్లు ప్రతిపాదించగలమని ఆంతరంగిక శాఖామంత్రి శ్రీ ఎం. నరసింగరావు శ్రీ కె. వెంకటరెడ్డికి తెలియిజేశారు.

మదరాసునుండి ప్రచురిత మౌతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రచారం ఔతున్న హిందు వేక్ష పత్రిక చాల అసభ్యంగా ఉందనే విషయంలో మంత్రి గౌరవ సభ్యునితో ఏకీభవిస్తూ ప్రస్తుత చట్టాల ప్రకారం ఆ పత్రికను ఆంధ్రనుండి నిషేధించటానికి అవకాశంలేదనీ, బిల్లు ఆమోదించినతరువాత తగుచర్య తీసుకోగలమనీ ఆంతరంగిక శాఖ మంత్రి అన్నారు.



రవాణా వాహనాల రంగులకు రాజు

శీఘ్రతరమైన వాతావరణ లక్షణాలను తట్టుకొనగల శక్తి రవాణా వాహనాలకు వేసే రంగులకు వుండితీరాలి. ఈ గుణాలు మాత్రమే గాక, చక్కని మెరుగునిచ్చే గుణంకూడా డ్యూలక్స్ కున్నది. డ్యూలక్స్ చాలా ఆదాయకరమైనది — రంగు చిరకాలం మన్నగలదు.

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

కలకత్తా • బొంబాయి • మద్రాసు • న్యూఢిల్లీ. IGC-310 TB

ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లి॥

(స్థాపితము: డిసెంబరు 1911)

ఇండియన్ జాయింట్ స్టాక్ బ్యాంకులలోకెల్ల పెద్దది

	రు.
అనుమతించిన మూలధనము	6,30,00,000
చందాచేసిన ధనము	5,77,50,000
చెల్లించిన ధనము	3,15,00,000
రిజర్వుఫండు, తత్సర రిజర్వులు 31-12-1960 నాటికి	4,15,79,722
డిపాజిట్లు	2,00,07,37,976

హెడ్ ఆఫీసు: మహాత్మాగాంధీ రోడ్, ఫోర్ట్, బొంబాయి-1.

లండన్ బ్రాంచి: 159, ఫెన్‌చర్చివీధి, లండన్ ఇ.సి. 3.

★

మ్యాయార్క్ ఏజంట్లు:
* ది మార్టిన్ గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్క్
* ది చేస్ మన్ హాటన్ బ్యాంక్

★

ఇండియా, పాకిస్థాన్, బర్మా మరియు లండన్‌లోగల ప్రధాన వ్యాపార కేంద్రములలో బ్రాంచీలు, సబ్-ఆఫీసులు గలవు.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:
ఆదోని, అలెప్పీ, ఆల్వే, అంబాసముద్రం, అడిసన్ బిల్డింగ్స్ మౌంట్ రోడ్ (మద్రాస్), బెంగుళూర్, బెంగుళూర్ కంటోన్‌మెంటు అవిన్యూ రోడ్ (బెంగుళూరు), భీమవరం, కన్నూరు, చిదంబరం, చెన్నా బజార్ (మద్రాసు), కొచ్చిన్, కోయంబత్తూరు, కూనూరు, దావణగిరి, దిండిగల్, ఏలూరు, ఎర్నాకులం, ఈరోడ్, గుడీవాడ, గుల్బర్గ, గుంటూరు, ఇరింజలకుడ, కాకినాడ, కరూరు, కారైకుడి, కొట్టాయం, కోవిలపట్టి, కోజికోడ్, కుంబకోణం, కర్నూలు, మద్రాసు, మధురై, మంగళూరు, మౌంట్ రోడ్ (మద్రాస్), మైలాపూరు (మద్రాసు), మైసూరు, పనగోటి, పొల్లాచి, క్విలన్, రాజమండ్రి, రాజపాళెం (రామనాథం జిల్లా), సేలం, సౌకారుపేట (మద్రాసు), తాడేపల్లిగూడెం, తంజావూరు, తణుకు, తెనాలి, త్యాగరాయనగర్ (మద్రాసు), తేని, తిరుచిరాపల్లి, తిరుచిరాపల్లి కంటోన్‌మెంటు, తిరునల్వేలి జంక్షన్, తిరునల్వేలి టౌన్, తిరుపూర్, తిరువారూరు, తిరువన్నామలై, తిరువేండ్రం, టూటికోరిన్, ఉడుమల్‌పేట, వెలూరు, విజయవాడ, విరుదునగర్, విల్లింగ్‌డన్ ఐలెండ్ (కొచ్చిన్-3).

ప్రతి రకమైన బ్యాంకింగు వ్యవహారములు జరుపబడును. వివరములు కావలసినవారు దరఖాస్తు చేసి పొందవచ్చును.

ఈ బ్యాంకి అనుబంధ కంపెనీ ఎగ్జిక్యూటర్ మరియు ట్రస్టీ వ్యవహారములను తంగీకరించును.

అవిన్యూ బిల్డింగ్స్ (మౌంట్ రోడ్) నందు పూర్తిగా యేర్పరచి డిపాజిట్ చేయబడిన ఆఫీసు, మరియు త్యాగరాయనగర్ (సౌండబజార్) ఆఫీసులందు సేఫ్ డిపాజిట్ లాకర్లు గలవు.

ఎన్. కె. కరంజియా,
జనరల్ మేనేజరు.

SISTAS-CB-17

"అనాసిన్"

ఇప్పుడు ఆరోగ్యకరంగా సీలు చేయబడినట్టి కొత్త సెల్లోఫేన్ ప్యాకెట్‌లో నున్నది

4 ఔషధములతో గూడిన అనాసిన్ చాలా మేలైనది

వైద్యుని సురక్షితమైన ఔషధ నిర్ణయమువలె వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగు మందులనుగలిగి నొప్పిని అతివేగముగాను, పూర్తిగాను నివారించు అనాసిన్ ఇప్పుడు ఆరోగ్యకరంగా కొత్త సెల్లోఫేన్ ప్యాకెట్‌లో సీలు చేయబడియున్నది. అనాసిన్ (1) తల నొప్పులు జలుబులు, పల్లు నొప్పి, ఒళ్లు నొప్పులు అతి వేగముగా నివారించును. (2) నరముల పోటులను శమనపరచి — మీకు సౌఖ్యంగా విశ్రాంతి నిచ్చును. (3) నీరసమును పోగొట్టును (4) జ్వరమును తగ్గించును. అనాసిన్ అందలి నాలుగు మందులతో నొప్పి నివారణకు చాలా మంచిది. 'అనాసిన్'ను ఎల్లప్పుడూ ఇంట్లో ఉంచుకోండి. 32 బిళ్లలుగల చోర - నిరోధక సీసాలలో కూడా దొరుకు చున్నది.

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

Z. 41 (a)

గంటల పంచాంగం

కార్యరినామ సం॥ ఫాల్గుణ బ॥ ద్వాదశి 1961 సం॥ మార్చి 14 మంగళవారం సుం॥ ద్వాదశి ప. 9-20; శ్రవణం ప. 8-13; ధనిష్ఠ తె. 5-54; వర్జ్యం ప. 11.50 మ 1-17 తు.

బ॥ త్రయోదశి మార్చి 15 బుధవారం బు॥ త్రయోదశి ఉ. 6-16; చతుర్దశి రా 8-13; శతభిషం రా 8-37; వర్జ్యం ప. 12-24 ల 1-51 తు

ఆంధ్రపత్రిక

ఒకుదేయుని యొపరించిన
కరకర త్రుప్రియము తన కనంబున కగుదా
కొరుతుక పని సేయకునికి
పరాయణము పరమధర్మపరములు కెల్లన్.
(మహాభారతము)

కార్యరినామ సం॥ ఫాల్గుణ బ॥ ద్వాదశి
మంగళవారం

కాంగ్రెస్‌లో రాజీ

రాష్ట్రశాసనసభలకాంగ్రెస్ పక్షంలో ప్రబలిన తగాదా తీరడానికి అనువైన రాజీ కుదిరినట్లు మొన్న ఉభయవర్గాలవారు చేసుకున్న ఒప్పందంవల్ల వ్యక్తమవుతున్నది. అయితే ఈ విధమైన ఒప్పందాలుకుదరడం, అవి చివరకు బెడిసిపోవడం జరిగి వున్నది కాబట్టి, ఇప్పుడు కుదిరిన ఒప్పందం అనుదినం ఆచరణలో ఏవిధమైన ఫలితాలకు దారితీస్తుందో ఎవరూ చెప్పలేరు. మొదట ఎన్నికల సంఘం ఏర్పాటు సందర్భంలోను, శ్రీ నరోత్తమరెడ్డిస్థానే శ్రీ పళ్లం రాజును రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవికి ఎన్నుకున్న సమయంలోను కూడా సంపూర్ణ ఏకీభావం, ఏకమత్యం చేకూరుతుందనీ, చేకూరినట్లేననీఅందరూ చెప్పుకున్నారు. అదిజరగలేదు. ఆ తర్వాత; కాంగ్రెస్ అధినేత ప్రధాని నెహ్రూ ఢిల్లీనుంచి స్వయంగావచ్చి వివాదంతో సంబంధం వున్న వారందరినీ గట్టిగా మందలించి వెళ్లిన అనంతరం కూడా కాంగ్రెస్ వాదులమధ్య తగాదాలు తీరిపోలేదు. ఈ పరిస్థితులలో ఇప్పుడేదో ఒప్పందంకుదిరి పార్టీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నంత మాత్రాన, లోలోపల ప్రబలి వున్న తగాదాలు, స్పర్థలు తీరిపోయినవని విశ్వసించడానికి ఆస్కారమెక్కడ? రాష్ట్రరాజకీయాలను ఇప్పటికి దాదాపు ఏడాదినుంచీ పట్టి బాధిస్తున్న వైషమ్యాలు పైపై ఒప్పందాల ద్వారా తేలిపోయేటంత స్వల్పమైనవని ఎవరైనా ఎంతవరకు చెప్పగలరు? ఇంతటితో ఇవి నిజంగా పూర్తిగా తీరిపోతే సంతోషించనివారు వుండరు.

అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించక తప్పదు. శ్రీకృష్ణప్ప, సాదిక్ ఆలీ, రామారెడ్డి కృషివల్ల, అంతర్గతమై వున్న ఈఅభిప్రాయ భేదాలన్నీ తొలగినట్లు కన్పిస్తున్నా ఇప్పుడు కుదుర్చుకున్న ఈఒప్పందంలోనే కలతలు తిరిగి తలఎత్తడానికి తగిన అంకురాలు వున్నవన్న అనుమానానికికూడా తావులేకపోలేదు. ఈ ఒప్పందం ద్వారా రాష్ట్ర కాంగ్రెస్‌లోని రెండు వర్గాలకు అధికార పరిగణన లభ్యమైందని భావించవలసి వస్తున్నది. అధికారం విషయంలోను, పార్టీపదవుల విషయంలోను పంపిణీకి పత్రాలు వ్రాసుకున్నట్లుగా మొన్నటి తంతు అంతాజరిగింది.

అసలు పరిస్థితి ఈ విధంగా కొట్టవచ్చినట్లు కన్పిస్తుంటే అఖిలభారత కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ, కేంద్రమంత్రి శ్రీ కృష్ణప్ప రాష్ట్రకాంగ్రెస్‌లో లేని తగాదాలను పత్రికలు గోరంతలు కొండంతలుచేసి ప్రకటించినట్లు వ్యాఖ్యానించారు. వీరు చేసిన ఈ విమర్శ అర్థరహితమైనదనే చెప్పవలసి వస్తున్నది. రాష్ట్రకాంగ్రెస్‌లోగాని, మంత్రి వర్గంలోగాని ముఖాతత్వం, తీవ్ర అభిప్రాయ భేదాలు లేనిపక్షంలో శ్రీ సాదిక్ ఆలీ, శ్రీ కృష్ణప్ప ప్రభృతులు ఆంధ్ర రాజధానికి సరిగా ఈ పార్టీ కార్యవర్గం ఎన్నిక సమయానికి రావలసిన అగత్యం ఏమికల్గింది? ఉభయ వర్గాల మధ్య రాజీ కుదిరినట్లు, దానిని కాంగ్రెస్ అధ్యక్షుని ఆమోదం నిమిత్తం పంపుతున్నట్లు ప్రకటించవలసిన అవసరం ఎందుకు కల్గింది? పత్రికలు ఏవో చేసినట్లు శ్రీ సాదిక్ ఆలీ విమర్శించడాన్ని బట్టిచూస్తే రాష్ట్రపరిస్థితి, రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాలు ఏవిధంగా పరిణమిస్తూ వచ్చాయో వీరికి అర్థమైనట్లు కన్పించదు. అసలు పరిస్థితిపట్ల ఎవరికి వారు తమకళ్ళు మూసుకుంటే మూసుకోవచ్చుగాని, లోకం కళ్లు మూయడం సాధ్యమా?

కాంగ్రెస్ వాదులు గత పదినెలల్లో బహిరంగంగా వీధినపడి ఒకరినొకరు తెగనాడుకున్నారు. ముఖానాయకులైనవారే పేర్లతోను, పేర్లు లేకుండాను పత్రికలకు పరస్పర విమర్శలతో, దూషణలతో ప్రకటనలు విడుదలచేసుకున్నారు; ఇందుకు అతి విరివిగా సభావేదికలను ఉపయోగించుకున్నారు. అందుచేత పత్రికలు వివాదాలను రెచ్చగొట్టినట్లు విమర్శించడంలో ఎంతమాత్రం అర్థం లేదని మరొక మార్పు చెప్పనలసి వస్తున్నది.

కాంగ్రెస్‌లో విరుద్ధవర్గాలు ఏర్పడడం, వాటిమధ్య వివాదాలు, ఘర్షణలు నడవడం మొదటి నుంచి వున్నసంగతే కావచ్చు. అధికారవ్యామోహం వున్నంత కాలం దాన్ని పంచుకోడానికీ, లేదా పూర్తిగా చేజిక్కించుకోడానికీ పోటాపోటీలు ఏర్పడ్డం సహజమే కావచ్చు. నేటిప్రపంచంలోసగం అల్లకల్లోలానికిఅధికారతృష్ణే కారణమైనమాట కూడా నిజమేకావచ్చు. అయితే ఈ విధమైన సంఘటనలు, సంఘర్షణలు చెలరేగినప్పుడు వాటిని సవ్యంగా, సమంజంగా, సకాలంలో సర్దుబాటు చేయడానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గంమాత్రం ఏ పరిష్కారమార్గాలను అనుసరించిందనికూడా ఇక్కడ ప్రశ్నించక తప్పడం లేదు. కాంగ్రెస్‌పెద్దలు ఔదాసీన్యం ప్రదర్శించిన కారణం చేతనే, ఇదమిత్థమని ఒక పరిష్కార పద్ధతిని సూచించని కారణం చేతనే ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గవ్యవహారం ఇంత విషమంగా పరిణమించిందని కూడా చెప్పవలసివస్తున్నది. అందుచేత రాష్ట్రంలో చెలరేగిన పదినెలల అశాంతికి తన బాధ్యత కూడా చాలావరకు ఉన్నదని అధిష్ఠాన వర్గం మరచిపోకూడదు.

రాష్ట్ర కాంగ్రెస్ విభేదాలు తీరిపోయినవి కాబట్టి ప్రతిపక్షులు కట్టుకున్న గాలిమేడలు కూలిపోయినట్లేనని ఆర్థికమంత్రి అభిప్రాయపడుతున్నారు. ప్రతిపక్షాలు గాలిమేడలు కట్టుకున్నా, గట్టిమేడలు కట్టుకున్నా అందుకు అసలు అవకాశం ఎవరివల్ల ఏర్పడిందోకూడా ఎవరికి వారు ఆత్మపరీక్ష చేసుకుని ప్రశ్నించుకోవలసిన విషయం. కాంగ్రెస్‌నాయకులైన వారే ఎవరికి వారు దౌర్బల్యాన్ని ప్రదర్శించి, ఎదటివారుదానివల్ల ఏదో ప్రయోజనం పొందాలని ప్రయత్నించారన్నందువల్ల లాభం ఏమిటి?

అధికారంలో వున్నవారు ఎవరైనప్పటికీ తమ చేతల ద్వారా, మాటలద్వారా ఇతరులకు మార్గదర్శకులు కావలసిన బాధ్యత ఒకటి వున్నది. ఈ విధమైన మార్గదర్శక వైఖరిని అవలంబించినప్పుడే, దేశంలో ప్రజాస్వామ్య విధానం బలపడే వీలుంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ వాదులు కుదుర్చుకున్న రాజీ పథకంలో రాష్ట్రరవాణామంత్రి రాజీనామా వ్యవహారం కూడా ఒకఉపాఖ్యానంగా తయారైంది. మంత్రి తమపదవికి రాజీనామా ఇచ్చి వున్నారు. ముఖ్యమంత్రి ఆ రాజీనామాను ఆమోదించడంలేదు. ఇదివరకు జరిగిన వ్యవహారంలో ముఖ్యమంత్రి ఇందుకు పూర్తిగాభిన్నమైనధోరణిని వ్యవహరించారనే విషయం మర్చిపోకూడదు. ఈ విధంగా రెండుర కాలప్రమాణాలను పాటించడం ఎంతమాత్రం అభిలషణీయం కాదు. ఇందులో ప్రధాని నెహ్రూతో సంప్రతించిగాని నిర్ధారణ చేయవలసిన అంశం ఏమున్నదో బోధపడదు. లోగడ రాజీనామాను వారి అనుమతితో ఆమోదించడం జరగలేదుగదా? ఈ విషయంలో సుప్రీమ్‌కోర్టుకు అప్పీలు చేసే ప్రసక్తిని కూడా తెస్తున్నారు. ఒకవేళ సుప్రీంకోర్టు క్రిందికోర్టు తీర్పురద్దుచేస్తే రాజీనామాలన్నీ రద్దయిపోయి తిరిగి మంత్రిపదవులలో ఆయా వ్యక్తులను ప్రతిష్ఠించడం జరుగుతుందా? జరగదు. అందుచేత పదవికి రాజీనామా ఇచ్చిన మంత్రిని ఎంత త్వరిగా తప్పకోనిస్తే ప్రజాస్వామ్య విధానానికి అంత మంచిది. శీఘ్రమే ఒక నిర్ణయానికివచ్చి సత్సంప్రదాయాలను సంరక్షించవలసిన బాధ్యత కూడా ముఖ్యమంత్రిమీద వున్నది.

ఇప్పుడు కాంగ్రెస్ పక్షంలో వాస్తవంగా ఏదైనా రాజీకుదిరి వుంటే, దాని ప్రకారం ఉభయపక్షాలవారు నడుచుకుని, రాష్ట్రాన్ని అల్లకల్లోలంపాలుచేసిన స్పర్థలకు పూర్తిగా స్వస్తిచెప్పి సంపూర్ణ ఐకమత్యంతో వ్యవహరిస్తే రాష్ట్రప్రజాబాహుళ్యం సంతోషిస్తుంది.

మోటారు కార్మికు అణుశక్తి బ్యాటరీలు

లండన్, మార్చి 13: "కొన్ని సంవత్సరాలపాటు ఆయిల్ లేకుండా కార్లను నడిపేందుకు" సోవియట్ శాస్త్రజ్ఞులు "అణుశక్తి బాటరీలను" కనిపెట్టారని మాస్కోరేడియో తెలియజేస్తోంది.

అణుశక్తి రియాక్టర్లు మనుపుచాలా పెద్దవిగా వుండి, కార్లలో ఉపయోగించేందుకు వీలుకానివిగా వుండేవి. కాని ఇప్పుడు శాస్త్రజ్ఞులు ఈ రియాక్టర్లను 'బకెట్ సైజు'లో తయారుచేసి, వాటి ఉష్ణాన్ని నేరుగా విద్యుచ్ఛక్తిగా మార్చేటట్లు అమర్చారు.

మాస్కోలోని సోవియట్ ఆర్థిక విజయాల ప్రదర్శనలో ఈ అణుశక్తి బాటరీలను చూడవచ్చని తెలియజేశారు.

సింహళంలో కొన్ని రాష్ట్రాలలో ఆహారధాన్యాల కరువు

ఫెడరల్ పార్టీ సత్యాగ్రహం మూలంగా పరిపాలనా కార్యక్రమాలకు అంతరాయం

కొలంబో, మార్చి 12: సింహళంలోని తూర్పు ఉత్తర రాష్ట్రాల సచివాలయాలలో కొన్ని దినాలుగా పూర్తిగా కార్యకలాపాలు ఆగిపోయినందున అక్కడి ప్రజలకు బియ్యం, పంచదార, ఆహారదినుసులు మొదలైనవి కరువై, చాలా బాధపడుతున్నారు.

సింహళాన్ని అధికారభాషగా గుర్తించినందుకు వ్యతిరేకంగా ఫెడరల్ పార్టీవారు జరుపుతున్న సత్యాగ్రహం ఫలితంగా పరిపాలన పూర్తిగా దెబ్బతిన్నది. సత్యాగ్రహాన్ని అణచివెయ్యడానికి ప్రభుత్వం ఈవిధంగా ప్రతీకారం తీర్చుకొంటున్నదని ఫెడరల్ పార్టీవారు ఆరోపిస్తున్నారు.

సచివాలయాలలో పని ఆగిపోయినందున పైరెండురాష్ట్రాలలో నివసించే ప్రజలు బియ్యపుకోటాలను పత్రాలను సహకార సంఘాలనుంచి సంపాదించలేకపోతున్నారని, ఎందువల్లనంటే ఆ పత్రాలు సచివాలయాలవారిచ్చే రశీదులపై తీసుకొనవలసియున్నదని ప్రభుత్వంవారు తెలుపుతున్నారు.

ఈలోగా ఫెడరల్ పార్టీవారు దొరికినచోట్ల బట్లు, బెల్లం, పంచదారమొదలైనవి సంపాదించి సహకార సంఘాలకు పంచిపెడుతున్నారు.

సత్యాగ్రహాన్ని ఆపివేసి దాతాము ఫెడరల్ పార్టీలో సంప్రదింపులకు పూనుకోమని ప్రభుత్వం తెలుపుతోంది.

"ఏదోవిధంగా పరిష్కారానికి వస్తేగాని" తాము సత్యాగ్రహాన్ని ఆపబోమని ఫెడరల్ పార్టీవారు ప్రకటిస్తున్నారు.

కాని సిలోన్ ప్రధాని కొమన్ వెల్తు ప్రధానుల సమావేశానంతరం వచ్చేలోపున సమస్య పరిష్కారమయ్యే సూచనలు లేవని తెలుస్తోంది.

కృష్ణాజిల్లా మార్కెట్ కమిటీ

మళ్ళీ బండి తిరుపతయ్య అధ్యక్షులుగా నియామకం

హైకోర్టు ఉత్తర్వు అమలు: శాసనసభలో మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 13 : కృష్ణాజిల్లా మార్కెట్టు కమిటీ అధ్యక్షపదవికి మరల శ్రీ బండి తిరుపతయ్యను నియమిస్తూ ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసి ఉన్నది. వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి నేడు శాసనసభలో శ్రీ విశ్వేశ్వరరావు (కమ్యూ) కు తెలియజేశారు.

రిస్క్విజిషన్ నోటీసును పురస్కరించుకొని ప్రభుత్వంవారు ఆదేశించినప్పటికీ, కమిటీ సమావేశము జరువనందున శ్రీ తిరుపతయ్యను అధ్యక్షపదవినుండి తీసివేసినట్లు ఆయన చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు సమాధానము యిస్తూ ప్రభుత్వ ఉత్తర్వును హైకోర్టు రద్దు చేసినందున వారిని మరల నియమించినట్లు కూడా వ్యవసాయ మంత్రి చెప్పారు.

గిరిజనాభివృద్ధికి ఆర్థిక కమిషన్

సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి మసూమాబేగం నేడు శాసనసభలో గిరిజనాభివృద్ధి ఆర్థిక సహాయ సంస్థ ప్రయోజనాలను తెలంగాణా ప్రాంతానికి విస్తృతం చేయలేదని శ్రీ పి. వి. నరసింహారావు (కాంగ్రెసు)కు తెలియజేశారు.

ఈ కార్పొరేషన్ నిర్వహణను గూర్చి పరిశీలించే నిమిత్తము రివిన్యూ బోర్డు రెండవ సభ్యుడు శ్రీ కె. ఎన్. అనంతరామన్‌ను ప్రభుత్వమువారు నియమించారని వారి పరిశీలనాంశములలో కార్పొరేషన్ కార్యకలాపాలను తెలంగాణాలోని షెడ్యూలు ప్రాంతాలకు విస్తృతము చేయటమా లేక వేరే కార్పొరేషను ఏర్పాటు చేయటమా అనేది కూడా ఉన్నదని చెప్పారు.

గిరిజనుల అవసరాల నిమిత్తము మంథెన తాలూకాకు రు. 60 వేలు మంజూరు చేసినట్లు, అదిగాక 4 పగటి పాఠశాలలు ఒక రాత్రి పాఠశాల, రెండు చేతి పరిశ్రమల కేంద్రాలు మంథెన తాలూకా గిరిజన ప్రాంతాలలో నిర్వహించబడుతున్నట్లు తెలియజేశారు.

బాలమానసిక వికాసం

తగిన సాహిత్యం అవసరమని మద్రాసు ఆర్థికమంత్రి హితవు

మద్రాసు, మార్చి 12 : నిన్న సాయంకాలం రాజాజీ హాలులో, బాల సాహిత్యకారుల ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. మద్రాసు ఆర్థిక, విద్యామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

కాలంతోబాటు బాలల మానసిక వికాసం పెరుగుతూ వస్తున్నది. నేడు వారి ఊహలు రాకెట్లు, చందమామపై విహరిస్తున్నాయి. వారి ఊహలను తదనుగుణంగా తీర్చిదిద్దటానికి, బాలల రచయితలు సముచిత కృషి చేయాలని శ్రీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బాల సాహిత్యంలో మెచ్చుకోదగిన కృషి చేసిన శ్రీ పి. ఎన్. అప్పుస్వామి, శ్రీ ఎం. పి. పెరియసామితూరన్‌లకు మంత్రి షీల్డులు బహూకరించారు.

శ్రీమతి సరోజినీవరదప్పన్, తమ స్వాగత వచనాల్లో బాలలు, కులమత విబేదాలు అతిక్రమించిన విశిష్టస్వరూపులని వారికి సముచిత సాహిత్యం అందజేయటం మన విధి అని పేర్కొన్నారు. పాశ్చాత్యదేశాలు బాలల పట్ల ఎంతో శ్రద్ధ తీసుకొంటూ ఉండగా, మనదేశంలో బాలసాహిత్యం బహు కొద్దిగా ఉండటం శోచనీయమని చెప్పారు. అధ్యక్షత వహించిన శ్రీ వల్లియప్ప కూడా ఇదే అంశాన్ని పేర్కొన్నారు.

శ్రీ పి. ఆచార్య, శ్రీ ఎ. చిదంబరనాథ చెట్టియార్ బహుమతి పొందిన రచయిత లిద్దరినీ ప్రస్తుతించారు. రచయిత లిద్దరూ సముచితంగా సమాధాన మిచ్చారు. శ్రీ పూవణ్ణన్ కృతజ్ఞతాభి వందనాలతో సమావేశం ముగిసింది.

తిరుమలకు విమానాశ్రయం

సాధ్యపడదని ప్రభుత్వ సమాధానం

(ఆంధ్రపత్రిక విశేషిరి)

హైదరాబాద్, మార్చి 10 : తిరుపతిలో విమానాశ్రయం స్థాపించి, మద్రాసు నుంచిగాని, మరే యితర తగిన ప్రాంతం నుండి గాని, షటిల్ సర్వీసు ఏర్పాటు చేయవలసిందిగా తిరుమల తిరుపతి దేవస్థానపు అధికార్లు ప్రభుత్వాన్ని కోరారని, కేంద్ర ప్రభుత్వం ఈ విషయం పరిశీలించి కొన్ని సాంకేతిక సంబంధమైన, పరిపాలనా సంబంధమైన ఇబ్బందులవల్ల అది సాధ్యపడదని దేవస్థానం అధికార్లకు చెప్పివేసిందని రాష్ట్ర దేవాదాయ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి శ్రీ కె. సీతారామస్వామి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ పసల గోపాలరెడ్డి ప్రశ్నకు సమాధానమిస్తూ పుత్తూరు తాలూకా నారాయణవరం గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని స్వాధీనం చేసుకోవటానికి ఉద్దేశించిందని, ప్రభుత్వం ఇందుకు సంబంధించిన షెడ్యూలు సవరిస్తుందనీ దేవాదాయ మంత్రి అన్నారు.

శ్రీ ధర్మభిక్షం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి రెవెన్యూ శాఖలో పనిచేసే పించను విషయము ఇంకా తేలని ఉద్యోగులు హైదరాబాద్ జిల్లాలో 20 మంది, నల్గొండలో 17 మంది ఉన్నారని అన్నారు.

పొగాకుపై పన్ను

పరిశ్రమకు దెబ్బ

టెక్కలి, మార్చి 8 : "దేశవాళీ ముడి పొగాకుపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్టులో ప్రతిపాదించిన పన్ను పెంపు పుగాకు పరిశ్రమకు తీవ్ర అఘాతం లాంటి" దని టెక్కలి తాలూకా పుగాకు వ్యాపారుల సంఘ అధ్యక్షులు శ్రీ మల్లిపెద్ది జగ్గారావు, కార్యదర్శి శ్రీ మాదుగుం సత్యనారాయణ విమర్శించారు.

"విచక్షణారహితంగా మాటిమాటికి పెంచుతున్న యీ పన్ను అసామాన్యమే గాక, అతి భారం కూడా. ఈ విధించబోయే పన్నువల్ల వేలాది కుటుంబాలకు దెబ్బ తగులుతుంది. ఎన్నో క్లిష్ట సమస్య లుత్పన్న మవుతాయి. కనుక గౌరవనీయులైన మంత్రులు, పార్లమెంటు సభ్యులు ఈ సమస్యను సానుభూతితో పరిశీలించి ప్రజాశ్రేయస్సు దృష్టితో ఈ పన్ను పెంపు కార్యక్రమం విరమించవలసిందిగా అభ్యర్థిస్తున్నాం. గౌరవనీయ అర్థిక మంత్రికి తంతి మూలంగా ఈ అభ్యర్థన అందచేయటం కూడా జరిగింది. అని కూడా వీరు ప్రకటించారు.

వేసవిలో మంచి నీటి సరఫరాకు అద్దెలారీ

రాజమండ్రి పురపాలక సంఘం తీర్మాణం

రాజమండ్రి, మార్చి 10 : రాజమండ్రి పురపాలక సంఘం ఇటీవల చైర్మన్ శ్రీ నిడదవోలు వెంకటనరసింహం అధ్యక్షతన సమావేశమైంది. పట్టంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గూర్చి, తదితర విషయాల గూర్చి సభ్యులు వేసిన ప్రశ్నలకు పురపాలక సంఘ కమీషనరు, చైర్మను సమాధానిచ్చారు. ఈ ప్రశ్నోత్తర సందర్భంలో కమీషనరు శ్రీ వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య ప్రశ్నకు సమాధానంగా, ఇందావరంలోడ్డు వైద్యశాల డాక్టరు వరారి అయినందున ఆయన్ను సస్పెండ్‌చేసి మరియొక డాక్టర్ను తాత్కాలికంగా నియమించారని చెప్పారు.

ఆ తరువాత పురపాలక సంఘంవారు శ్రీపాద సుబ్రమణ్యశాస్త్రి మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. ఈ తీర్మానంపై శ్రీయుతులు నరసింహం, వి. ఎల్. ఎన్. వెంకట్రామయ్య, జి. ఎస్. బాలాజీదాస్ ప్రసంగించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పసలా చంద్రారెడ్డి ఈ నగరానికి వచ్చినప్పుడు ఆయనకు పౌరసన్మానం జరపాలని తీర్మానించారు.

పురపాలక సంఘ ఉన్నత పాఠశాల అదనపు సౌకర్యపు ఏర్పాట్లు పరిశీలించి వివేదించేందుకు శ్రీయుతులు జిల్లా సుబ్బారావు, బేరి ముత్యాలరెడ్డి, షేక్ మస్తాన్, చైర్మన్‌లతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేస్తూ తీర్మానించారు. మెరక ప్రాంతాలకు వేసవిలో త్రాగే నీటిని సరఫరా చేసేందుకు ఒక అద్దె లారీని నెలాఖరు వరకు నియమించేందుకు అంగీకరిస్తూ ఏయే ప్రాంతాలకు ఎంత నీటిని సరఫరా జరగాలో నిర్ణయించేందుకు శ్రీయుతులు వంకాయల సుబ్బారావు, బేరి ముత్యాలరెడ్డి, మోరంపూడి కలింగరావు, పుల్లి అప్పారావు, చైర్మన్‌లతో ఉపసంఘాన్ని నియమిస్తూ కూడా తీర్మానించారు. (స్వ. వి)

రాజధానిలో పిచ్చి ఆసుపత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10 : హైదరాబాదులో సర్వ సౌకర్యాలు ఉన్న మానసిక వైద్యాలయం (పిచ్చాసుపత్రి) ఏర్పాటు చేయటం లాభదాయకమా కాదా అన్న విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి. వి. జి. రాజు శ్రీ ఎన్. కాశిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అయితే యీ విషయంలో ఒక స్థిర నిశ్చయానికి ఇంకా రాలేదని మంత్రి వెల్లడించారు. (ఆం. వ. ప్రతినిధి)

తిరుపతిలో మునిసిపల్ స్థలాల ఆక్రమణలు

రెవెన్యూశాఖతో కలిసి చర్యతీసుకోవాలని పురపాలకులకు కలెక్టర్ హెచ్చరిక

తిరుపతి, మార్చి 7 : చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ బి. ఎ. తాహిర్ తిరుపతి పురపాలక సంఘ నివేదికను (1959—60) సమీక్షిస్తూ మొత్తంమీద సంతృప్తికరంగా ఉందని తెలిపారు.

అర్థిక పరిస్థితి సమీక్షలో పన్నుల మొత్తం రు. 3,13,666 ఉందని, అందులో రు. 2,93,395 మాత్రమే వసూలైందని, మిగిలిన రు. 2,771 వసూలు కాలేదని తెలుపబడింది. మొత్తం 93.5 శాతం పన్నులు వసూలయినాయి. పన్నులు గాక ఇతర ఆదాయంలో మొత్తం రు. 81,995 వసూలవలసి యుండగా రు. 65,884 మాత్రం వసూలయింది. గనుక పై వసూలు కాని మొత్తాలను వెంటనే వసూలయేట్లు చూడాలి.

రవాదారులపై రు. 21,006 వ్యయమయింది. పట్టణంలోని ప్రధాన వీధులప్రక్క కాలువలు ఉన్నాయి. ఎత్తు పల్లాలుగా ఉన్న వీధులను వెడల్పు జేయడానికి పురపాలక సంఘం తగిన ప్రయత్నాలు చేయాలి.

ఈ సంవత్సరారంభంలో 327 అక్రమణ కేసు లున్నాయి. ఇవిగాక ఈ సంవత్సరం కొత్తగా 969 అక్రమణ కేసులు నమోదు చేయబడ్డాయి. మొత్తం 1296 కేసుల్లో ఈ సంవత్సరం 151 కేసులు మాత్రమే పరిష్కృత మయ్యాయి. మిగిలిన అక్రమణ 1145 కేసులు మిగిలివున్నాయి. మిగిలిన అక్రమణ కేసులు పరిష్కరించడం కోసం పురపాలక సంఘంవారు రెవెన్యూశాఖ వారితో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. మునిసిపల్ భూములు ప్రభుత్వ భూముల్లో తిష్ట వేసుకు కూర్చునే దోరణి నానాటికి పెరిగిపోతోంది. దీనిని వెంటనే అరికట్టాలని కలెక్టర్ తమ సమీక్షలో మాచించారు.

విద్యుద్దీపాలు పెంచాలి

నగరంలో 730 విద్యుద్దీపా లున్నాయి. ఇందుగ్గాను రు. 24,795 ఖర్చు చేస్తున్నారు. ప్రభుత్వంవారు ఇదివరకే సూచించిన విధంగా మునిసిపాలిటీవారు లైట్ల సంఖ్యను ఎక్కువ చేయాలి. పట్టణపు ప్రాధాన్యత అధికమవుతున్న దృష్ట్యా వీధి మూలల్లో ఎక్కువ శక్తివంతమైన విద్యుద్దీపాల నేర్పాటు చెయ్యాలి.

పాయిఖానాలు

ఇంతవరకు లెక్కగట్టిన 6700 గృహాలలోను 2604 ఇళ్లలో మాత్రమే పాయిఖానా లున్నాయి. అవసరమయితే ప్రజారోగ్య చట్టంలోని శిక్షా విధానాలను ప్రయోగించయినా వరే ఎక్కువ గృహాలలో పాయిఖానా లేర్పాటయేట్లుగా చూడాలి.

పట్టణ ప్రణాళిక పథకాలలో ఇంతవరకు ఏవిధమైన పురోగతి జరుగలేదు. పట్టణ పథకాలు అమలు జరిగేటట్లుగా చూడాలి.

పట్టణంలో 16 ప్రాథమిక పాఠశాలలున్నాయి. 1—7—59 వ తేదీన 8 పాఠశాలలను ప్రయివేటు మానేజిమెంటు వద్దనుంచి తీసుకొనడమైనది. ఈ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థుల సంఖ్య మొత్తం 4,246. పట్టణంలో పాఠశాలలకు పోదగిన వయసులోని బాలబాలికల సంఖ్య 8,607. 4,306 మంది బాలబాలికలకు విద్యావకాశాలు లేవు. అని కలెక్టరు తమ సమీక్షను ముగించారు.

కామన్వెల్తునుంచి దక్షిణాఫ్రికా వెలి

బ్రిటిష్ ప్రధానికి పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

బట్లర్ స్క్రాస్, మార్చి 12 : దక్షిణాఫ్రికాను, జాతివివక్షగల విదేశాలనుకు, కామన్వెల్తునుంచి తొలగింపుకే వోటు వేయాలని పార్లమెంటు కార్మిక పక్ష సభ్యులు ఇద్దరు నేడు శ్రీ మాక్మిలన్‌ను కోరారు. వీరు సమర్పించిన లేఖపై 38 మంది కార్మిక సభ్యులు సంతకం చేశారు.

లేఖలు

బోధన్ ఫ్యాక్టరీకి సిమెంటు రోడ్డు

ఆర్యా!

నిజామాబాదుజిల్లా బోధన్ కోర్టువద్ద నుండి పోస్టాఫీసు వెనుకవైపువరకున్న బోధన్ పట్టణ మధ్య రోడ్డు పొడవు రెండు మైళ్ళు. తరచుగా 1961—62 బడ్జటులో 60 కోట్ల 60 లక్షలు లోటును ఆర్థిక మంత్రి చూపించారు. ఈ తరుగును భర్తీ చేయటంకోసం 60 కోట్ల 87 లక్షల రూపాయల పన్ను విధించారు. ద్రవ్యోల్బణం మూలంగా వీర్పడ్డ ధరల పెరుగుదలవల్ల రూపాయి విలువ తగ్గిపోయి మధ్యతరగతి, బీద ప్రజలకు చాలా కష్టం సంభవిస్తుంది. వారు ఎంతో కష్టపడి దాచుకున్న ధనమంతా జీవనంకోసం వ్యయపర్చాల్సివస్తుంది. అంటే బీదప్రజల ఆదాయం ధనవంతుల చేతుల్లోకిపోయి, మధ్య తరగతి ప్రజలను అధిక బాధలకు గురిచేసి ధనవంతులను మాత్రం మరింత ధనవంతులుగా చేస్తుంది.

ఈ ద్రవ్యోల్బణంవల్ల వీర్పడ్డ ధరల పెరుగుదలవల్ల వస్త్రాలు ఆహార ధాన్యాలు పెరుగుదల పరిమితమై పోతుంది. అందువల్ల ప్రజా జీవన ప్రమాణం, ఆర్థిక దుస్థితి మారదు. కనుక ప్రభుత్వం ఆలోచించి దేశాభివృద్ధికి దెబ్బతగలకుండా, లోటు బడ్జటును చూపకుండా ఆరు వదుపాయాలను చేకూర్చి మధ్యతరగతి ప్రజలను రక్షిస్తారని ఆశిస్తున్నాను.

—మరబాన అప్పారావు, అనకాపల్లి, పట్టణ, తాలూకా చిల్లర వర్తక సంఘ కార్యదర్శి, అనకాపల్లి.

* * *

కోళ్ళ పరిశ్రమ

ఆర్యా!

కోళ్ళ పెంపకం అభివృద్ధి కావాలని ప్రభుత్వం విరివిగా ప్రచారం చేస్తున్న ఈ రోజులలో మందులు లేమివల్ల వేలాది కోళ్ళు చనిపోవడం శోచనీయం.

ఇటీవల ప. గో. జిల్లా పోలవరం తాలూకా కన్నాపురంలోను, చుట్టుపట్ల గ్రామాలలోను కోళ్ళకు తెగుళ్ళు తగిలి వేలాదిగా చనిపోయినవి. ఈ ప్రాంతాలలో కొన్ని కుటుంబాలు వీటి పెంపకమే ప్రధాన జీవనంగా గడుపుచున్నవారున్నారు. నేనొక వి. ఎల్. డబ్ల్యు. గారిని అడుగగా వారు కొయ్యలగూడెం బి. డి. ఓ. వారికి రిపోర్టు చేసినానని యిు, మందులు లేమివలన రోగ నిరోధక చర్య తీసుకొన వీలు కలుగలేదని చెప్పేరు. ఇటువంటి సమయాలలో మందులు సప్లయి చేయలేకపోవడం కంటె తప్పిదం వేరొకటి ఉండదు. ముందైనా ఇట్టి లోపాలకు అవకాశం లేకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

—కొప్పుల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి, ప. గో. జిల్లా కాంగ్రెస్ సంఘం.

* * *

తెలుగు పండితుల జీతాలు

ఆర్యా!

గౌ॥ ఆర్థికమంత్రిగారు 13—12—60 ఆంధ్ర శాసన సభలో ప్రకటించిన తెలుగు పండితుల జీతములో గ్రేడు 1, గ్రేడు 2, గ్రేడు 3. గ్ర

ప్రణాళిక లక్ష్యంబట్టి పన్నులు తప్పవు; మార్పేది లేదు

రాజ్యసభలో దేశాయ్ గట్టి జవాబు: పేద ప్రజకుభారమైన పన్నులు లేవని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 13: కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో 1961-62 బడ్జెట్ పై చర్చకు సమాధానమిస్తూ పన్నుల ప్రతిపాదనలను సమర్థించి వాటిని సవరించే అవకాశాలు లవలేశమైనా లేవని సూచించడమే కాక అధికలాభాల పన్ను విధించాలనే సూచనను త్రోసిపుచ్చారు.

ఇప్పుడు లాభాలు యుద్ధకాలంలో అంతగా లేవని, అందు చేత అధిక లాభాలపై పన్నువేయడం బాగా పని చేస్తున్నసంస్థలకు వాతపెంటిది కాగలదని దేశాయ్ విశదపరిచారు.

చిన్నకొట్లవాళ్ళు ధరలు పెంచితే....

కేంద్రమంత్రి పన్నులు విధించిన కొన్ని సరకుల చిల్లరవర్తకులు పేరాశతో ధరలు పెంచారనే విమర్శకు శ్రీ దేశాయ్ జవాబిస్తూ "ఆ చిన్నవాళ్ళు తప్పులకు నేను బాధ్యుణ్ణికాను సంఘంలోని పెద్దలు ఏంచేస్తున్నారో? వాళ్ళను పట్టియివ్వవలసింది కీలే. అయినా అట్టి అక్రమ లాభార్జనను అరికట్టడం గురించి ఆలోచిస్తూ శ్రీన్నాను" అని జవాబిచ్చారు.

దేశంలో అభివృద్ధి ప్రణాళికలు కోట్ల కొలది ప్రజలకు ఉద్దేశించినా బాగుపడింది కోటికి నూటికి ఒక్కరేనన్న విమర్శను మొరార్జీఖండించి దేశం పచ్చగనిపించినది వచ్చే కామర్ల వారికేనని అన్నారు. ప్రణాళిక సత్ఫలితాలు దేశమంతటా సమానంగా పంచబడి వుండక పోవచ్చునన్నారు.

కృశ్చేవ్ కితాబు

"భారత దేశం సాధించిన అభ్యుదయం ఆశించవలసిన దానికంటే ఎక్కువేనని" సోవియట్ ప్రధాని చేసి వున్న వ్యాఖ్యను దేశాయ్ గుచ్చిగుచ్చి చెప్పి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త వైపుచూచి "గురువు వాక్యం ఎందుకు నేర్చుకోరు?" అని అన్నారు.

ఇంతకుముందు బడ్జెట్ పై చర్చ సమయంలో శ్రీ పి. రామమూర్తి (కమ్యూనిస్టు-మద్రాసు) ప్రసంగిస్తూ కరిపించవలన్నీ ఒక్కరివద్దనే బిగించబడి వుండడంవల్లనూ, అక్రమలాభాలను అరికట్టేందుకు వీలుగానూ చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం పునరాలోచనలు జరుపవలసివున్నారు.

భారతి ప్రభుత్వపు ప్రస్తుత ఆర్థిక విధానాల పుణ్యమా అని సామాన్య ప్రజలు చమటోడ్చి సంపాదించినదల్లా కుబేరులు పిడికిట బిగించి ఆటలాడేవారి చేతుల్లో "చీమలు పెట్టిన పుట్టలు పాములే తలా అవుతున్నవన్నారు.

వ్యక్తిస్వామిక రంగం ప్రమోజనాలకు గట్టెగొడుతున్న ప్రభుత్వం పట్టి వుంచినందువలనే ధరలను అదుపులో పెట్టలేకపోతూ వున్నారంటే ఎవ్వరూ ఆశ్చర్యపడ నవసరంలేదన్నారు.

పోషకపుష్టి సమాజస్థాపన అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పే దానికీ, చేసేదానికీ ఎక్కడా పొంతనలేదని విమర్శించారు.

బ్యాంకులూ, జీవిత భీమాసంస్థ కొద్ది మందికే బాగా లాభదాయకంగా వుండనీ, వాటికి కల విశేషసంపదతో కొందరు దేశ ఆర్థిక వ్యవస్థను ఇష్టం వచ్చినట్లు మార్చివెయ్యగలుగుతున్నారని చెప్పారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ అనుమతించే దానికంటే ఎక్కువ లాభాలను వీరు గడిస్తున్నప్పుడు వీరిపై అధికలాభాల పన్ను విధించడం ఎంతో న్యాయమని నొక్కి చెప్పారు.

విదేశాల పారిశ్రామికాధిపతులు భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి అనుమతించడం విదేశీద్రవ్యం కొరతగా వున్న ఈరోజులలో ప్రమాదకరమని శ్రీ రామమూర్తి గట్టిగా చెప్పారు. ఇందువల్ల సంపద అంతా పెద్దపెద్ద పారిశ్రామికుల చేతుల్లో చిక్కి వుండడమే కాక విదేశీగుత్తందారులతో అవిముడివడి వుండగలవన్న విషయం మరువరాదన్నారు.

సైన్యంలో ప్రమోషన్లు

శ్రీరామ్ సాహై (కాంగ్రెస్) ప్రసంగిస్తూ సైన్యంలో ప్రమోషన్లు గుంకించి చెయ్యబడుతున్న విమర్శలను ఖండించారు. ఇట్టివిమర్శలవల్ల సాయుధ దళీసభ్యులలో అసంతృప్తి పెరగగలదన్నారు, ప్రధాని, దేశీయాంగమంత్రి, రక్షణమంత్రికల కమిటీ ప్రమోషన్లను నిర్ణయిస్తున్న సంగతిని ఆయన జ్ఞాపకపరిచారు.

హిందూస్థాన్ ఉక్కుసంస్థ మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ సుధీర్ ఘోష్ మాట్లాడుతూ ఉక్కుకర్మాగారాల నిర్వహణపట్ల కొంతి అసంతృప్తి ప్రకటించి తృతీయప్రణాళికలో ప్రభుత్వసంస్థలు దేశారపరాలకు టాను 150 కోట్ల రూపాయల విలువ చేసే ఉక్కును ఉత్పత్తిచెయ్యడం సందేహాస్పదమన్నారు.

ఆర్థికమంత్రి పైవిమర్శను ఖండించి ఉక్కుకర్మాగారాలలో ఉత్పత్తి ఈ వత్సరం సాగకముందు లాభాలకు అర్హులు కావడం తెగదన్నారు. ఏదేళ్ళలో ఆశించిన మిరుమిట్ల వుండగలవని నొక్కి చెబుతూ అట్టిది జరగకపోతే తగినంతసమర్థంగా పని జరగలేదని ఒప్పుకొంటామని చెప్పారు. అయినా ఒక ఉక్కుకర్మాగారం నుంచి పైటకు వచ్చిన వ్యక్తి కూడా ఆ రంగంలో ఇంకా సమర్థుడే భుజాలు ఎగరవేయడం సబబు కాదేమోనని సందేహం వెలిబుచ్చారు.

ఆశించిన ఉత్పత్తి సాధించలేకపోయిన బొగ్గుగనులను ప్రభుత్వం జాతీయం చెయ్యదలచునని ఆర్. కె. కులకర్ణి (కాంగ్రెస్-మధ్యప్రదేశ్) సూచించారు.

దేశరక్షణకు పెచ్చు వ్యయం

శ్రీ ఎస్.ఎన్. టాండా (కాంగ్రెస్-ఉత్తరప్రదేశ్) మాట్లాడుతూ తృతీయ ప్రణాళిక అవసరాలకు కొత్తపన్నులు అవసమేనని సమర్థించారు.

భారత ఉత్తర సరిహద్దులలో ముప్పు వాటిల్లి వుండగా రక్షణకు కేటాయించిన మొత్తం కొద్దిపాటిదేనని అభిప్రాయాన్ని ఆయన ప్రకటించారు కూడా.

శ్రీ ఎమ్. పి. భార్గవ (కాంగ్రెస్-ఉత్తరప్రదేశ్) ప్రసంగిస్తూ జనాభా పెరుగుదలను అరికట్టడం ఎంతైనా అవసరమన్నారు. దేశజనాభా విపరీతంగా పెరిగిపోతూ వున్నందువల్ల పారిశ్రామికోత్పత్తి ఎంతైనా చాలడం లేదన్నారు.

ప్రణాళిక వ్యయం పెరుగుదల

పశ్చిమ బెంగాల్ స్వతంత్రుడు శ్రీ సుధీర్ ఘోష్ బడ్జెట్ ప్రతిపాదనలైతే బలపరిచినారు కానీ వాటివల్ల ధరలు పెరిగి ప్రణాళిక వ్యయం పెరుగగలదన్న విషయాన్ని మొరార్జీ గమనించివుండ లేదని వాపోయారు.

ఎగుమతుల ధరలు, ఉక్కుధరలు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోవడాన్ని మరికొందరు సభ్యులు విమర్శించారు.

మంత్రి సమాధానం

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ బడ్జెట్ పై చర్చకు సమాధానమిస్తూ బడ్జెట్ ప్రతిపాదనలను బలంకొద్దీ బలపరచి ఇంకా ఇలా అన్నారు:

"ఎంత మంచి బడ్జెట్ నైనా విమర్శించడం సులభం. అయితే ఆ విమర్శ చేసేటప్పుడు సవ్యాపసవ్యాలు ఆలోచించాలి.

వచ్చే సంవత్సరం ప్రణాళికక్రింద 7500 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వున్నది. దానిని తగ్గించాలని చెప్పిన పుణ్యాత్ముడు" ఒక్కడు లేడు. అలా చెప్పకపోగా, "ఊ, హెచ్చించండి" అని అన్నవారున్నారు.

అట్టి ప్రణాళికకు విదేశీసహాయం సమకూర్చుకొనడమే కాక దేశంలోని సంపదలను సమకూర్చుకోవలసి వుంది. కేంద్రం 1150 కోట్లు, రాష్ట్రాలు 500 కోట్లు సంపాదించవలసి వుంది.

"నేను కనిన పన్నులలో వాల్టింట మూడువంతులైనా సామాన్య మానవులపై పడడం లేదన్న విషయాన్ని కఠిన విమర్శకులైనా ఒప్పుకొనక తప్పదు.

అగ్గిపెట్టెల విషయంలో పన్ను హెచ్చించబడలేదు.

పోకస్కాట్లు దిగుమతి అయ్యే వాటిపై పన్నువుంది కొని దేశంలో తయారైనవాటిపై లేదు. దిగుమతిసరుకుపై లాభం మూడు వాలుగు రెట్లు వుంటున్నది. అందులో కొంతేగా బడ్జెట్ తీసుకోదలచింది.

టీ, కాఫీలు విదేశీద్రవ్యాన్ని తెందుచేతులా ఆర్జించి పెట్టేవి. దేశంలో వాటి వినియోగం తగ్గిస్తేనే ఎగుమతులకు అవకాశం వుంటుంది. అలా తగ్గించాలి అంటే కొద్దిపాటి పన్ను చురక తప్పదు.

మేము తలపెట్టిన పన్నువల్ల పదిన్నల కాఫీ ధరలో, 20 కప్పుల టీలో ఒకటిక - ఒక్కటంటే ఒక్కనయా పైసా, పెరుగుతుంది.

సిగరెట్ల ధరలు అక్కడక్కడా రవ్వంత పెరగవచ్చు. జవతా మార్కు బీడీ ధరలకు బీడీ పనివుంచాము. పెరగదే.

"మేలురకం కిరసనాయిలుకే కొత్త బడ్జెట్ మజాకన్పిస్తుంది. పల్లెటూళ్ళలో వాడేరకాన్ని పదిలీటేళ్ళాము. లోగడ తక్కువరకం కిరసనాయిలు వగైరా వాడేవారు యిప్పుడు మేలురకంది వాడుతున్నారూ అంటే వారి అభ్యున్నతికి అదే అద్భుత నిదర్శనం. మరి అట్టివారు కొత్త పన్నుకట్టేందుకు కరకూడదు."

శ్రీ దేశాయ్ సమాధానానంతరం సభ రేపటికి వాయిదాపడింది.

లండన్, మార్చి 12: ఈ ఏడాది మేలో రిపబ్లిక్ గా అవతరించనున్న దక్షిణాఫ్రికా కామన్వెల్తు సభ్యత్వం కొనసాగించడానికి అనుమతించాలా, అక్కర్లేదాక్ అన్న ముఖ్య సమస్యపై కామన్వెల్తు ప్రధానుల సమావేశం రేపు నిర్ణయించనున్నది.

శ్రీ కోటంరాజు మర్తరణంపై రైల్వేపోలీసుల దర్యాప్తు

రాజ్యసభలో రైల్వేమంత్రి ప్రకటన

దినాపూర్ సెక్షన్‌లో అలారంగొలుసు తిరిగి ప్రవేశపెట్టాలనే సభ్యులసూచనల తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 13: శ్రీ కోటంరాజు రామారావుగారు ఏ పరిస్థితులలో మరణించారో కనుగొనే నిమిత్తమై రైల్వేపోలీసువారు తూర్పు రైల్వేకిచెందిన ముగ్గురు ఉన్నతోద్యోగులు పరిశోధనలు చురుగా కొనసాగిస్తున్నారని నేడు రాజ్యసభలో రైల్వేమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ తెలియజేశారు. ఆ పరిశోధనలు పూర్తయేవరకు తాను ఏవిధమైన అభిప్రాయము చెప్పలేనని అన్నారు.

తూర్పు రైల్వేలోని దీనాపూర్ సెక్షన్‌లో అలారం గొలుసులను తీసివెయ్యవలసినదనే ఉత్తరువును రద్దు చేయకుండా అలాగే వుంచుతానని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు. అనవసరంగా గొలుసులు లాగటం ఈ సెక్షన్‌లో ఎక్కువయినందున ఆ వుత్తరువును రద్దు చేయమని అన్నారు.

అనేక మంది సభ్యులు చర్చ జరగాలని పట్టుబట్టారు. పరిశోధన ఫలితాలు తెలిసేంతవరకు వేచియుండవలసినదని అధ్యక్షులు అన్నారు.

అంతకుముందు, రైల్వే ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామిమాట్లాడుతూ ఇలా అన్నారు:

శ్రీ రామారావుగారు, ఆయన కుమార్తె, మరొక జర్నలిస్టు కలసి పాట్నాలో హౌరా-ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌లోని మూడవక్లాసు "స్లీపర్ కోచ్"లో ఎక్కారు. వారు సరిగా పెట్టెద్వారం వద్దనున్న సీట్లలో కూర్చొన్నారు. శ్రీ రామారావుగారు ద్వారంనకి దగ్గరగా వున్న సీటుమీద కూర్చుని వున్నారు.

ఉదయం 10-30 గం రైలు బుక్సార్ స్టేషన్ చేరగానే ఒక ప్రయాణీకుడు క్రిందపడిపోయినట్లు రిపోర్టుచేయబడింది. అదే రైలులో ప్రయాణం చేస్తున్న రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ అట్నుంచి రైళ్లకు జాగ్రత్తగా పరిశీలించి శ్రీ రామారావుగారి శరీరాన్ని చేరవెయ్యవలసినదిగా ఉత్తర్వుచేశారు. గం 11-40 నిముషాలకు జనతా ఎక్స్‌ప్రెస్‌లో ఆయనను తీసుకువచ్చారు. దిఘాహా స్టేషనువద్ద ఆయనను రైల్వే డాక్టరు పరీక్షించి చనిపోయినట్లువెల్లడించారు. శరీరాన్ని బుక్సార్ స్టేషన్‌వద్ద రైల్వే అధికారులు మరల పరీక్షించి చనిపోయినట్లు ధృవపరిచారు. మృతిక శేబరాన్ని రైల్వే పోలీసులకిచ్చివేశారు. సివిల్ పోలీసులు పరిశోధించిన పిదప బంధువుల కప్పగించివేశారు.

రైల్వే ఉపమంత్రి ఇలా అన్నారు: "దీనివల్ల నడుస్తున్న రైలునుంచి పడిపోయి అకస్మాత్తుగా మరణించారని చెప్పవలసియుంటుంది. శవపరీక్ష చేయలేదు. రైల్వే పోలీసులు కేసును రిజిస్టరు చేశారు. వారి రిపోర్టు కొరకు వేచియున్నాము. పైన చెప్పిన ఉన్నతోద్యోగుల పరిశోధన మార్చి 12న ప్రారంభమైంది. ఇంతవరకు జరిపిన పరిశోధనల మూలంగా శ్రీ రామారావుగారు కూర్చున్న సీటువద్దనున్న తలుపులు సరిగా పనిచేస్తూనే వున్నదని తెలుస్తున్నది.

అడపా తడపా అనవసరంగా గొలుసులు లాగివెయ్యటం అప్రాంతంలో ఎక్కువగా జరుగుతూంది. దీనిమూలంగా రైళ్ళు అనవసరంగా ఆగివోవటం, ప్రయాణికులకు ఇబ్బందికలగటం గూడ్సు రైళ్ళు రాక పోకలకు ఆటంకం ఏర్పడటం మొదలైన చెన్నో జరుగుతున్నాయి. కనుక అలారం గొలుసులను పనిచేయకుండా తీసివేయటం తప్పనిసరి అయింది.

రైల్వే ఉపమంత్రి చేసిన ప్రకటనపై అనేకమంది సభ్యులు ప్రశ్నలవర్షం కురిపించారు. చర్చ జరగాలని, రైల్వేవాగు క్రిమినల్ అజాగ్రతకు బాధ్యులనిఆరోపించారు. శ్రీ భూపేష్‌గుప్తా మాటలాడుతూ శ్రీరామారావుగారితోటి ప్రయాణీకులను పరీక్షించారా, ఆయన శరీరం వచ్చేలోపున 90 నిముషాలసేపు ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రయాణీకుల ఉపయోగార్థం పెట్టబడిన అలారమ్ గొలుసును ఎందుకు పనిచేయించటం ఆపివేశారని శ్రీ గుప్తా అడిగారు.

శ్రీమతి యశోదరెడ్డి మాటలాడుతూ రైల్వేవాగు అలారమ్ యంత్రాన్ని తీసివేసినప్పుడు మరొక ఏర్పాటేదైనా చేయాలని కోరారు. శ్రీ ఫరీదుల్ అన్సారీ, శ్రీ ఎ. డి. మణి అలారమ్ గొలుసులను యిప్పుడైనా పనిచేయించడం ప్రారంభిస్తారా అని అడిగారు.

అనవసరంగా అలారమ్ గొలుసులు లాగటాన్ని అరికట లేకపోయి రైల్వేవారు గొలుసులు పూర్తిగా పనిచేయించడం ఆపివేయడం గురించి సభ్యులు పదే పదే ప్రశ్నలు వేశారు. దానిపై రైల్వే మంత్రి ఈ విధంగా సమాధానం చెప్పారు:—

"ఈ విషయం ఒకరి అభిప్రాయానికి చెందినది. ఎక్కడయినా గొలుసులను అనవసరంగా లాగివేయటం అత్యధికంగా జరుగుతుంటే, ఆ ప్రదేశంలో వాటిని పనిచేయించడం ఆపివెయ్యమని ఉత్తర్వుచేశాము. అంతకంటే మరొక ఉపాయం లేదు. అది తప్పనిసరి అయింది. సకారణయుతంగానే వాటిని ఆపివేశాము. ఈ విధంగా చేయటంవలన ఒకరిద్దరకు మాత్రం ఇబ్బంది కలుగుతుంది. కాని వాటిని ఆ విధంగా వుంచటం మూలంగా అనేక వందలమంది ప్రయాణీకులు బాధపడవలసి వస్తుంది."

తాడేపల్లి గూడెం పత్రికా రచయితల సంతాపం

తాడేపల్లి గూడెం, మార్చి 11:— స్థానిక పత్రికా విలేఖర్లు నిన్న ఉదయం శ్రీ జి. ఆర్. వర్మ అస్వస్థులైన సమాచారమై, సుప్రసిద్ధ పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు, శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రి గార్ల మరణమునకు సంతాపము తెలియజేస్తూ తీర్మానించారు. రాజధానిలోయున్న పత్రికా విలేఖరులకు గవర్నమెంటు బస్‌లలో ఉచిత ప్రయాణ సౌకర్యములు కలిగించిన విధంగానే జిల్లాలోని విలేఖరులకు అట్టి సౌకర్యము కలుగజేయవలసినది, పంచాయతి సమితులలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలను తిలకించడానికి వెళ్లినపుడు - వారి లు సేకరించడానికి వెళ్లే సందర్భంలోను, తాడేపల్లి గూడెం ప్రత్యేక ప్రాధాన్యత దృష్ట్యా, యిచ్చట ఆ సదుపాయాలు వర్తింపచెయాలని ప్రణాళికా శాఖామంత్రిని కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

కామన్వెల్తు పాలిటి పట్టుపీడుగు

దక్షిణాఫ్రికా జాతివివక్షణ

బ్రిటిష్ మతాధికారి వ్యాఖ్య

లండన్, మార్చి 13: 'జాతివివక్షణా విధానం బ్రిటిష్ కామన్వెల్తు పాలిటి భయంకరమైన పుట్టుకురుపు (కాన్సర్) వ్యాధి లాంటిది. దక్షిణాఫ్రికాలోని డాక్టర్ హెర్‌వార్డు ఆయన ప్రభుత్వ సభ్యులలో హృదయ పరివర్తన లాక పోతే దేవుని పేరు మీద వారిని బ్రిటిష్ కామన్వెల్తునుండి నిష్క్రమించమని చెప్పాలి" అని లండన్‌లోని కోర్ట్ వార్క్ చర్చ్ డాక్టర్ మెర్‌వ్యన్ స్టాక్ ఉడ్ ఉద్ఘాటించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం తమదికాని ప్రభుత్వం అని చెప్పుకోవటం చాల ఘోర తప్పిదమని ఆ ప్రభుత్వం తమ చేతలతో చర్చనీయమనీ దురాగ్రహపు చర్యలతో జోడిస్తున్నదనీ ఆయన అన్నారు.

బెల్లంపై కొనుగోలు పన్ను త్వరలో రద్దు

వ్యవసాయమంత్రి వెల్లడి: వ్యాపారాభివృద్ధికి తీసుకొంటున్న చర్యల వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 13: బెల్లం వ్యాపారంలోని ప్రస్తుత మాంద్యాంధస్థితి బెల్లంపై కొనుగోలుపన్నును రద్దుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేటి శాసనసభా సమావేశంలో వెల్లడించారు.

శ్రీ శ్రీపెట్టి అప్పారావు బెల్లం మార్కెట్ పరిస్థితి సభవారి దృష్టికి తీసుకొనిరాగా శ్రీ రామచంద్రారెడ్డి పై విషయం వెల్లడించారు. రాష్ట్రంలో అనకాపల్లి నిజామాబాదు, చిత్తూరులు బెల్లం ఉత్పత్తికి, వ్యాపారానికి ప్రధాన కేంద్రాలని మంత్రి అన్నారు. 1959 తో పోల్చి చూస్తే 1960 సంవత్సరంలో ఈ మూడు కేంద్రాలలోనూ బెల్లపు ధరలు తగ్గిపోయాయని ఆయన వెల్లడించారు.

సంవత్సరం అంతా అధిక ధరలు ఉండగలవనే ఉద్దేశ్యంతో బెల్లాన్ని వ్యాపారులు అత్యధికంగా నిలవ చేయటం, ఉత్తర భారత దేశంలోని మార్కెట్లు నుండి మన బెల్లానికి గిరాకి హఠాత్తుగా తగ్గిపోవటం, మదరాసు రాష్ట్రంలో లేని మూడు శాతం కొనుగోలు పన్ను ఆంధ్రప్రదేశ్‌లో విధించబడటం, గిరాకీ రోజులలో బెల్లం నిల్వల రవాణాకు తగినన్ని రైలు వాగన్లు అభించకపోవటం ప్రస్తుత పరిస్థితికి కారణాలని మంత్రి వివరించారు. పై మూడు ప్రధాన కేంద్రాలకూ తగినన్ని వాగన్లు సప్లయి చేయమని ప్రభుత్వము రైల్వే అధికారులను అభ్యర్థించినట్లు మంత్రి వెల్లడించారు. అనకాపల్లికి వెంటనే 30 వాగన్లు తక్షణం పంపలేనిదని రాష్ట్ర ప్రభుత్వం రైల్వే అధికారులను కోరింది.

బెల్లంపై కేంద్ర ప్రభుత్వం విధించే ఒక శాతం సుంకాన్ని కూడ రద్దు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది అయితే ఈ విషయంలో తాము ఏమీ చేయజాలమని కేంద్రం నుండి సమాధానం వచ్చిందనీ మంత్రి అన్నారు.

భారతదేశపు బెల్లానికి సింగపూర్, సింహళము, మలయాలు ప్రధాన విదేశీ మార్కెట్ లని మంత్రి అన్నారు. అయితే యీ విదేశీ వ్యాపారాలు చాలవరకూ మద్రాసు వర్తకుల చేతులలో ఉన్నాయి. సింహళానికి ప్రధానంగా టూటికోరిన్, నాగపట్నం రేవుల నుండి ఎగుమతి జరుగుతోంది. సింగపూరుకు మదరాసు రేవు నుండి ఎగుమతులు జరుగుతున్నాయి. భారత ప్రభుత్వం ఎగుమతుల స్వేచ్ఛను ప్రసాదించినా ఈ ఉదార విధానాన్ని ఆంధ్ర వర్తకులు సద్వినియోగం చేసుకునే పరిస్థితిలో లేరు అని మంత్రి అన్నారు.

సింహళంతో నేరుగా వ్యాపారానికి చిక్కులు

సింహళ వర్తకులతో ఆంధ్ర వర్తకులు నేరుగా వ్యాపారం చేయటానికి అవరోధం సింహళ ప్రభుత్వం బెల్లం దిగుమతులపై కొన్ని నిబంధనలు విధించటమే నని మంత్రి అన్నారు. సింహళానికి బెల్లం దిగుమతి చేయటానికి లైసెన్సు కావాలి. ఆ లైసెన్సులు సింహళీయులకు మాత్రమే యిస్తున్నారు. అందువల్ల దిగుమతి లైసెన్సులు కలవారు యిచ్చే అర్థర్థసైననే బెల్లం ఎగుమతులు చేయవలసి వస్తున్నది. సింహళ వర్తకులకు మద్రాసు వ్యాపారులలో నిరంతర లావాదేవీలు ఉండటంవల్ల, మద్రాసు వ్యాపారులు డబ్బు తర్వాత యిచ్చే సదుపాయం లభించు సదుపాయాలు కలుగజేస్తున్నందునవల్ల ఆంధ్ర ప్రదేశ్ వర్తకులు లావాదేవీలలో దెబ్బ తింటున్నారని మంత్రి అన్నారు.

బెల్లం దిగుమతులమీద విధించిన ఆంక్షలను సడలించమని సింహళ ప్రభుత్వాన్ని భారత ప్రభుత్వం ద్వారా అభ్యర్థింప జేయాలని ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడ కూడ మంత్రి వెల్లడించారు.

బెల్లం ఉత్పత్తిచేసే ముఖ్య కేంద్రాలలో గిడ్డంగులు ప్రారంభించే విషయాన్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని మంత్రి అన్నారు.

ఇంతకుముందు ప్రసంగిస్తూ శ్రీ టి. అప్పారావు బెల్లం వర్తకుల చిట్టా వ్యాపారం వల్లనే చిత్తూరు జిల్లాలో బెల్లం ధరలు బాగా పడిపోయాయనీ, దళారులు నుండి ఉత్పత్తిదారులను రక్షించటానికి ప్రభుత్వం ఒక బెల్లం మార్కెటింగ్ బోర్డును నియమించాలనీ కోరారు.

బెల్లంపై కొనుగోలు పన్ను రద్దుచేసి, ఉత్పత్తిదారులకు గిడ్డంగి సౌకర్యాలు కలుగజేయాలనీ ఆయన అన్నారు.

చెలుకు సెస్సు నిధి ఇతరత్రా వినియోగం

పన్ను విధింపు సూత్రాలను ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని సభాపతి విమర్శ

హైద్రాబాదు, మార్చి 13: పన్ను విధింపుకు సంబంధించిన మూల సూత్రాలనే ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నదని, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ఇవ్వాళ శాసన సభలో విమర్శించారు.

పంచదార చెరుకుపై వసూలుచేసే సెస్సును సాధారణ ఆదాయానికి జమకట్టుతున్నారనీ కాబటి పేరే సెస్సునిధి అంటూ ఏమీలేదనీ మంత్రి ప్రశ్నల కాలంలో తెలియచేశారు. దానిపై సభాపతి ఈ విమర్శచేశారు.

సెస్సునిధిని, ఆయా పంచదారఫాక్టరీల పరిసరాలలో రోడ్లు మొదలైనవాటి అభివృద్ధికి వినియోగిస్తారని ప్రభుత్వం లోగడ తెల్పివున్న అంశాన్ని చాలమంది సభ్యులు సభాపతిదృష్టికి తెచ్చారు. అప్పుడు మంత్రి, ఆ నిధిని అచెరుకు పండించే ప్రాంతాలలోనే కాక, ఇతర ప్రాంతాలలోకూడా రోడ్లు మొదలైనవాటి అభివృద్ధికి వినియోగించ తలిచారనీ, అందుచేతనే దానిని సాధారణ ఆదాయంలో కలిపివేశారనీ తెలిపారు.

అప్పుడు సభాపతి కలుగజేసుకొని, ఒక పనికోసం వసూలుచేసిన సొమ్మును ఆ పనికోసమే ఖర్చుచేయటం మంచిదని అన్నారు.

ఈ సెస్సు నిధిగురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకొని ప్రభుత్వం చేసిందేమిటి అని కొందరు సభ్యులు అడిగారు.

ఆ తీర్పును న్యాయశాఖవారు పరిశీలిస్తున్నారని మంత్రి అన్నారు.

సభాపతి మళ్ళీ ఇందుకుకూడా ప్రభుత్వాన్ని తిప్పపట్టి, ఈ విషయంలో ఈ పాటికే చర్య తీసుకోవలసిందన్నారు. దీనినిగురించి నిర్ణయించటానికి నింకు నాలుగునెలలు ఎందుకు వేచివుండవలసి వచ్చిందని అడిగారు.

కోర్టునుగానీ, ఈ సభనుగానీ తలయించటం తమవుద్దేశం కాదనీ, కోర్టు ఉత్తరువును ప్రభుత్వం తిప్పకపాటిస్తుందనీ మంత్రి జవాబు చెప్పారు.

కేరళ మంత్రులపై అవినీతి ఆరోపణలు

ఆధారం లేకుండా కమ్యూనిస్ట్ సభ్యుల ఆసక్తి: శాసన సభలో గందరగోళం

త్రిరువేంద్రం, మార్చి 13: నేటి కేరళ శాసనసభా సమావేశంలో ఒక కమ్యూనిస్టు సభ్యుడు కొందరు మంత్రులపై లంచగొండితనం, బంధుప్రేమ, పక్షపాతం మున్నగు నేరాలను ఆరోపించటంతో సభలో గందరగోళం చెలరేగింది. ప్రభుత్వ పక్ష సభ్యులు ఈ నిరాధార ఆరోపణలను ఖండించి వుపసంహరించుకోగలరని సవాలు చేశారు.

ఒక కోత తీర్మానంపై ప్రసంగిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గోపాల కురూప్ మంత్రులు కాంట్రాక్టులలో జోక్యం కలిగించుకొంటున్నారనీ, ప్రభుత్వపక్ష సభ్యులు అదుపు లేని దురాక్రమణ చేస్తున్నారనీ అన్నారు. న్యాయవిచారణ సంస్థానాన్ని నియమిస్తే తాము ఆరోపణలను ఋజువు చేయగలమనీ, అలా ఋజువు చేయటానికి సర్దలో ఫలితాలను అనుభవించటానికి తాను సిద్ధంగా వున్నానని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టంథాను పిళ్ళై ఒక పరిస్థితిలో జోక్యం కలిగించుకొని సభ్యులు బాధ్యతారహితులైన, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారనీ, సభ్యులపై చర్యతీసుకునే అవకాశం లేకుండున ఇలాంటి చర్య తీసుకునే అవకాశం లేకుండున ఇలాంటి ఆరోపణలను సాక్ష్యాధారాలు లేకుండా చేయటాన్ని సభాపతి నిరోధించాలనీ కోరారు.

అంతకు లభ్యస్థ స్థానంలో ఉన్న కె. కె. విశ్వనాథన్ (కాంగ్రెసు) కార్యక్రమ నిబంధనావళిలోని 262 సూత్రాన్ని ప్రస్తావించి సభ్యుడు ఆరోపణలు చేయదలిస్తే తన ఛేంబర్‌లో శాస్త్రి సభాపతికి ముందుగానే తెలియజేయాలని సూచించారు. నిబంధనాలకు ప్రకారం ప్రసంగించాల్సిందిగా ఆయన సభ్యుని కోరారు.

ఎన్. కె. ఆర్. గౌరి (కమ్యూనిస్టు) ప్రసంగిస్తూ శాసనసభ సాధారణ సరిపోలనను గురించి చర్చిస్తున్నదనీ ఈ సందర్భంలో సభ్యులు బాధ్యతారహితులనే మంత్రులను గురించి, ప్రభుత్వోద్యోగులను గురించి ప్రస్తావించవచ్చునని అన్నారు.

సభాపతి సమాధానమిస్తూ క్రొత్త నిబంధనను గురించి సమావేశంలో ఆలోచించటం జరిగిందని గుర్తు చేశారు.

పోలీసుశాఖ సిబ్బంది కాంట్రాక్టు పనులను గురించి సభ్యుడు వివరాలు అడిగితే అది రెవిన్యూ మంత్రి శ్రీ పంచ్రపుండర్ పర్యటనగా శ్రీ కుమారన్ ఒక స్వీయ పత్రిక వివరాలను ప్రకటించిందని అన్నారు.

1966 నాటికి రాష్ట్రంలో 95 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి

మూడవ ప్రణాళికలో వ్యవసాయం అభివృద్ధికే అగ్రస్థానం

బడ్జెటు పద్దు ప్రతిపాదన: మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, మార్చి 13: వ్యవసాయంలో 15 కోట్ల 17 లక్షలు పెట్టుబడి పెట్టి తృతీయ ప్రణాళికాకాలంలో అదనముగా 25 లక్షల 4 వేల టన్నుల ఆహారధాన్యములను వుత్పత్తి చేయదలచినట్లు తృతీయ ప్రణాళిక అంతమునకు రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తి 94 లక్షల 68 వేల టన్నులవరకు పెంచగలదని నేడు శాసనసభలో వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చెప్పారు.

వ్యవసాయం పద్దు క్రింద రు 3,79,48,900 లు, వ్యవసాయ పథకాలపై పెట్టుబడి, పరిశోధన పద్దుక్రింద రు 4438000 లు మంజూరు కోరుతూ రు 3 కోట్ల 60 లక్షలతో రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయమును స్థాపించదలచామనీ, ఈ సందర్భములో కుమ్మింగ్సు కమిటీ నివేదిక ప్రభుత్వము వారి పరిపాలనలో వున్నదనీ మంత్రి చెప్పారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఆహార స్వయంసమృద్ధిని సాధించాలని అనుకున్నందున వ్యవసాయం ప్రధానమైన ఆంధ్రప్రదేశ్ అభ

కొవ్వాడ కాలవ రిజర్వాయర్

సమగ్ర దర్యాప్తు ఆవశ్యకత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 11 : ఆయకట్టు నిర్మాణానకు పూర్వము వరద నిరోధము, ఇరిగేషన్ నిమిత్తము కొవ్వాడ కాలవ రిజర్వాయరు నిర్మాణము గురించి సమగ్రమైన తర్కాన్ని జరుగవలసి ఉన్నట్లు పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అబ్బూరి సత్యనారాయణరాజు శాసనసభలో శ్రీ పి. కోదండరామయ్య చెప్పారు.

విశాఖపట్టణంలోని ప్రత్యేక దర్యాప్తు విభాగము ఎక్స్‌క్యూటివ్ ఇంజనీరు గత సెప్టెంబరులో ఈ పథకమును పరిశీలించినట్లు, ప్రాథమిక నివేదిక అందజేస్తామని హామీ యిచ్చినట్లు మంత్రి తెలియజేశారు.

ఆసియా దేశాల ఆర్థిక పరిస్థితి

ఆర్థిక సంఘసభలో చర్చ

న్యూఢిల్లీ, మార్చి 11: ఆసియా ప్రాంతాల ఆర్థిక సంఘ సమావేశం నేడు ఆసియా మొత్తంమీద ఆర్థిక పరిస్థితిని గురించి సాధారణ చర్చను ముగించింది.

ఈ సమావేశం సోమవారంనాడు తీసవాణిజ్య సంఘం సమర్పించిన నివేదికను చర్చిస్తుంది.

నేటి సమావేశంలో న్యూజిలాండు ఆస్ట్రేలియా, పశ్చిమజర్మనీ, చెకోస్లావేకియా, యుగోస్లావియా, హంగరీ హాలెండు, ఇజిప్టు ప్రతినిధులు ప్రసంగించారు. న్యూజిలాండు ప్రతినిధి సర్ గైపవర్స్ ప్రసంగిస్తూ ఆసియా అభివృద్ధికి, ప్రధానవస్తువులధరల స్థిరీకరణకూ వ్యవసాయోత్పత్తిని వృద్ధి చేయటం ప్రధానమని అన్నారు.

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు భంగపాటు

స్వతంత్రపార్టీ కలిగిస్తుందని రాజాజీ వివరణ : తమ "భీముబలం"పై చిత్ర వ్యాఖ్య

కలకత్తా, మార్చి 12 : డబ్బుతోటే ఎన్నికలలో విజయం సంపాదించగలమనే ధీమాలోవున్న కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

ధనాకర్షణను జయిస్తేనే భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పుట్టగతులు వుంటవని ఆయన గ్రుచ్చిగ్రుచ్చి చెప్పారు.

రాజగోపాలాచారి, స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా పాట్నానుంచి విమానంలో నేటి మధ్యాహ్నమిక్కడకు వచ్చారు.

వీరు నగరంలో మూడు రోజులు వుంటారు.

డమ్‌డమ్ విమానాశ్రయంలో రాజాజీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"కాంగ్రెస్ పార్టీ తాము వసూలు చేసిన, చేస్తున్న, చెయ్యనున్న డబ్బుతో, తమ పదవులకుకల ఆకర్షణతో, అసేక నియోజకవర్గాలలో రాగల ముక్కోణపు పోటీలలో విజయం చేబట్టగలమని చాలా చాలా భరోసాగావున్న సంగతి అస్మదీయులనికి తెలుసు.

స్వతంత్రపార్టీ మొట్టమొదటి గట్టి ప్రతి పక్షమని ఈ పార్టీ వారిని పిల్లి మంతిరాలు కొట్టిస్తామని, పాపం, కాంగ్రెస్ వారు అనుకుంటూవున్నారు.

మన వోటర్లు దుర్భర దారిద్ర్యంలో మగ్గుతూవున్నా ఒక్క డబ్బుకే ఎన్నికల విజయశక్తి లేదనే సత్యం,నగ్న సత్యం పాతం గుణపాఠం మేము చెప్పనున్నామంటే మీరంతా తలలూపగలరనే నేను తలపోస్తున్నాను.

"మా దృష్టి అంతా ఢిల్లీపైన, కేంద్ర ప్రభుత్వంపైనవుంది.

"కేంద్ర ప్రభుత్వమనే మహా కాయంలో లీనమైపోక తమ ప్రాముఖ్యాన్ని, రాజ్యాంగరీత్యా స్వయం నిర్ణయాధికారాన్ని సంపాదించుకోండి తమ్ముల్లారా అని రాష్ట్రప్రభుత్వాల వారికి మేము చెప్పదలచాము కూడా."

"ఊరకరారు..." అని ఒక విలేఖరి చేర్కొనగా "ఎప్పే, ఏమీలేదు. ఎప్పుడూ మద్రాసేనా? విసిగెత్తిదూ! మార్పుకోసం వచ్చాను. నా రాకవల్ల స్వతంత్రపార్టీ కార్యకర్తలలో నవోత్సాహం వెల్లివెరిసి సమధికదీక్షతో కర్తవ్యానుఖులను చేస్తుందని నా ఆశ, విశ్వాసం, అభిప్రాయమూను" అని రాజాజీ జవాబిచ్చారు.

జనరల్ ఎన్నికలలో స్వతంత్రపార్టీ జాతకం ఎలావుంది? అని ఒక విలేఖరి ప్రశ్నించగా విజయంఖాయం. నూటికి నూరుపాళ్ళు మా కా విశ్వాసంవుంది. అయితే ప్రజలు మా జయాపజయాలు గురించి ప్రశ్నించక మా లక్ష్యశుద్ధిని గ్రహించవలసిందనే కోరుతున్నాను" అని శ్రీ రాజగోపాలాచారి జవాబిచ్చారు.

మొగలాయిల మూసలో కాంగ్రెస్

ప్రజల ఛాతీపై తిష్ఠ వేసినట్లు రాజాజీ విమర్శ

దాల్సింగ్ సరాయ్ (ఉత్తర బీహారి), మార్చి 12:

కాంగ్రెస్‌ను విసిరివేసి స్వతంత్రపార్టీని ప్రభుత్వ సింహాసనంపై ప్రతిష్ఠించి వలసిందని బీహార్ ప్రజలకు స్వతంత్రపార్టీ సంస్థాపకుడు శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ రామ్‌గఢ్ మహాసభను ఆయన ప్రారంభిస్తూ అలనాటి మొగలాయి చక్రవర్తులవలె నేడు కాంగ్రెస్ పాలకులు సవాలక్ష అధికారాలు చేధరించి బీద బిక్కని కూడా పీల్చి పిప్పి చేసే పన్నుల భారంతో ప్రాణాలు తోడివేస్తున్నారన్నారు.

ప్రజల ఛాతీపై కాంగ్రెస్‌గజరాజు తిష్ఠవేసి వుందన్నారు.

అక్కడ ఢిల్లీలో, ఇక్కడిక్కడ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలను ప్రజాస్వామిక పద్ధతులలో విసిరివేయడం స్వతంత్రపార్టీ లక్ష్యమై వున్నదన్నారు.

800 మంది డెలిగేట్లు రాష్ట్ర మహాసభలో పాల్గొన్నారు. 25 వేల మందికి పైగా ప్రజలు సభావిశేషాలు తిలకించారు.

"కాంగ్రెస్ బకాసురుని పాలిటి భీముడు"

కాంగ్రెస్‌ను సమూలంగా త్రోసి పారవెయ్యకపోతే, తీసిపారవెయ్యడం అంటే మాటలు కాదని మాటకారిగా పేరొందిన రాజాజీ అన్నారు.

కాంగ్రెస్ తనకొక బకాసురునిగా తన్నిస్తుందంటూ కాంగ్రెస్ బకాసురునితో ద్వంద్వ యుద్ధానికి స్వతంత్రపార్టీ ఓ భీముని పంపగలదనే విశ్వసిస్తున్నానన్నారు.

"భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్న మాటేకాని ఒక్కరూపాయి భద్రమని అనుకొనడంలేదు.

"జీవితానికి భద్రతలేదు. ఆస్తికి భద్రతనాస్తి. వ్యాపారానికి శ్రీకారాలే కన్పిస్తున్నవి.

"ప్రజలకు పెళ్ళాం పిల్లాపీలా పైనే ఆసక్తి లేకుండా పోయింది. నిరాశా నిస్పృహలు నింగి కెగురుతున్నవి. భవిష్యత్‌పై ఆశ పాతాళమంటుకొంటున్నది" అని స్వతంత్రపార్టీ నాయకుడు పలికారు.

గాంధీ మహాత్ముని ముఖ్యలక్ష్యాల నుంచే తప్పి నంగునాచే కాంగ్రెస్ కలంలో ముసలం పుట్టుకు వచ్చిందంటూ గాంధీజీ సారథ్యంలో సాగిన స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ పాత్రవహించిన బీహార్ తెప్పు ఎన్నికల శాంతి సమరంలోనూ అదే భూమిక భరించి స్వతంత్రపార్టీ వారిని అధికారస్థానంలో సుప్రతిష్ఠులను చెయ్యవలసిందని శ్రీమాన్ చక్రవర్తి రాజగోపాలాచారి కోరారు.

ఆయుర్వేదం పట్ల శ్రద్ధ అవసరం

ప్రత్యేక డైరక్టరును నియమించాలని తెన్నేటి సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12 : "ఆయుర్వేదాన్ని ప్రభుత్వమువారు పేద బంధువులా చూడటం తగదు. మన దేశానికి సంబంధించిన ఈ మహత్తర చికిత్సా విధానానికి, బోధనకు వైద్యులకు తగు ఆదర గౌరవాలు ఇవ్వాలి. ఈ వైద్యానికి ప్రత్యేక డైరెక్టరును, వీలైతే ప్రత్యేక మంత్రిని గూడా నియమించాలి" అని ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథము గారు నిన్న ఆంధ్ర ఆయుర్వేద మండలివారు వారికి చేసిన సత్కార విందులో పాల్గొంటూ చెప్పారు. సమావేశానికి శ్రీ వేదాల రామానుజస్వామిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ గయా ప్రసాద్‌శాస్త్రి, పొజ్యం పార్థసారథి శర్మ, ప్రకాశ్‌చంద్ర శతపతి ప్రభృతులు ఆయుర్వేదానికి ప్రభుత్వము యివ్వవలసిన అధిక ప్రోత్సాహ అవశ్యకతను గూర్చి చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ రామానుజస్వామి దేశములో శుద్ధ ఆయుర్వేద వైద్యాన్ని, తర్ఫీదులూ ఆయుర్వేద వైద్యాన్ని ప్రతిఫలాపేక్షరహితముగా ప్రభుపోషణతో సాకుకొని వస్తున్న కుటుంబాలను ప్రోత్సహించవలసిన ప్రాధాన్యాన్ని విశ్వనాథంగారు దేశీయ వైద్యులకు, ఆయుర్వేద వైద్యులకు చేసిన సహాయాన్ని గూర్చి మాట్లాడారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు భారతదేశం స్వాతంత్ర్యము వచ్చాక ఆంగ్ల విద్యలకు, ఆంగ్లభాష, అధ్యాపకులకు జరుగుతున్న ఆదరాన్ని, దేశభాషలకు జరుగుతున్న అనాదరాన్ని వర్ణించి చెప్పారు.

ఆయుర్వేద వైద్యము చదవడానికి సంస్కృతవిద్యలో ప్రావీణ్యము ఉన్నవారిని ఎన్నుకోవాలి గాని ఆంగ్లభాషా భూషానికి ప్రాధాన్యము యివ్వడములో అర్థము లేదన్నారు. పాశ్చాత్య వైద్యుల ఆధ్వర్యాన ఈ శాఖ నడుస్తున్నంతవరకు వారు మత్సర గతులై వ్యవహరించే అవకాశము ఉన్నదిగనుక ఆయుర్వేదానికి తగిన ప్రోత్సాహము లభించదు గనుక ఆయుర్వేద వైద్యానికి ప్రభుత్వము ప్రత్యేక ధనాన్ని యిచ్చి శ్రద్ధను చూపాలన్నారు.

నూలుమిల్లు పనివారి బోనస్ సమస్య

అహమ్మదాబాద్, మార్చి 12: భారత ప్రతిమిల్లుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కృష్ణరాజ్ ఠాకర్‌సే నిన్న ఇక్కడికి వచ్చినవెంటనే ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్ వాసవాదతో దేశంలోని 8 లక్షలమంది గుడ్డలమిల్లుల ఉద్యోగుల బోనస్‌ను గురించి ప్రాథమిక సంప్రతింపులు జరిపారు. బోనస్‌ల విషయంలో ఒక సామరస్య పరిష్కారాన్ని సాధించేందుకు శ్రీ వాసవాదతో సంప్రతించేందుకు ప్రతిమిల్లుల సమాఖ్య శ్రీ ఠాకర్‌సేకు అధికారం ఇచ్చింది.

ఈ సమస్యపై ఒక అంగీకారం త్వరలోనే కుదరగలదనే ఆశాభావాన్ని ఉభయులూ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన బోనస్ కమిషన్ బోనస్‌లనుగురించి ప్రధాననూత్రాలను నిర్వాటు చేయగలదనీ, అంతవరకూ బోనస్‌ల విషయంలో మిల్లు యజమానులకూ ఉద్యోగులకు ఒక స్వల్పకాలీన అంగీకారం కుదురటం మంచిదనీ శ్రీ వాసవాద అన్నారు.

బోనస్ కమిషన్ తన నివేదికను 1963 మధ్యకాలంలో సమీపించగలదని ఆయన అన్నారు.

మద్రాసు క్రిసియన్ కళాశాల హిందీ ప్రేమీ మండలి

మద్రాసు, మార్చి 10: మద్రాసు క్రైస్తవ కళాశాల హిందీ ప్రేమీ మండలి వార్షికోత్సవం ఇటీవల శ్రీ ఉన్నత రాజగోపాలకృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. కళాశాల హిందీ ఉపన్యాసకులు శ్రీ కామాక్షీరావు, అధ్యక్షులు శ్రీ రాజగోపాలకృష్ణయ్య, వక్త శ్రీ ప్రయాగ్ నాథ్ చియర్వేదీలను సభవారికి పరిచయం చేశారు.

శ్రీ రాజగోపాలకృష్ణయ్య ప్రసంగిస్తూ రాజకీయంగా నిర్వుడ్డ ప్రాంతీయ భేదాలు పోవాలంటే హిందీ భాషా ప్రచారం బాగా కావలసివుంది. అన్నారు.

శ్రీ ప్రయాగ్ నాథ్ చతుర్వేది ప్రసంగానంతరం కార్యదర్శి నందన సమర్పణతో సభముగిసింది.

కోటంరాజుకు స్మారక చిహ్నం

ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సూచన

హైదరాబాద్, మార్చి 12: శ్రీ కోటంరాజు రామారావు మరణంపట్ల ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితలసంఘం సానుభూతి ప్రకటిస్తూ ఒక తీర్మానాన్ని చేసింది.

శ్రీ రామారావు మరణంవల్ల పత్రికా రచయితలకు తీరనినష్టము వాటిల్లినదని పేరు ఈతీర్మానములో పేర్కొన్నారు.

అఖిలభారత స్థాయిని శ్రీ రామారావు పేర ఒక స్మారక చిహ్నాన్ని నెలకొల్పాలనికూడా వీరు తీర్మానించారు.

రాజమండ్రి పత్రికా విలేఖరులు కూడా ఒక సానుభూతి తీర్మానాన్ని శ్రీ రామారావు మరణంపట విచారం ప్రకటించారు.

ప్రాగాటూల్సు ఉద్యోగుల సమ్మె వాయిదా

హైదరాబాద్, మార్చి 12: ప్రాగాటూల్సు ఉద్యోగుల సమితి సభ్యులు రాత్రి సమావేశమై రేపటినుండి ప్రారంభం కావలసిన సమ్మెను వాయిదా వేయాలని నిశ్చయించారు.

మార్చి 27 వ తేదీన జరిగే పాలక మండలి సమావేశములో ఉద్యోగుల కోర్కెలను పరిశీలిస్తారని ప్రాగాటూల్సు కార్పొరేషన్ జనరల్ మేనేజరు వ్రాసిన లేఖను పరిశీలించి ఉద్యోగుల సమితి పైనిర్ణయానికి వచ్చారు.





Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Kalinikrishna at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambha Prasad, Phone :Madras 2544 & 21747 Hyderabad : 5703.